నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 7, జూలై 2023 | 16 పేజీలు



## పెండింగ్ సిఎంఆర్ సకాలంలో పూర్తి చేయాలి: కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి



16లో...

## సమ్మెతో గ్రామాల్లో

# స్తంభించిన పనులు

- సంఘీభావం తెలిపిన రాజకీయ పక్షాలు
- ప్రభుత్వం స్పందించాలంటున్న కార్మికులు

ప్రభాతవార్త, సూర్యాపేట : సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు దిగారు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లోని 475 గ్రామాల్లో పనులు స్తంభించాయి. ఆయా మండల పరిషత్ కార్యాలయాల ముందు గురువారం నిరవధిక సమ్మెను చేపట్టారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగించనున్నట్లు కార్మికులు, ఉద్యోగులు పేర్కొన్నారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలిపారు. వారు చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు

2లో...





## దళితబంధు అమలుకు

# కసరత్తు

### నియోజకవర్గానికి 1100మంది ఎంపిక

ప్రభాతవార్త-నల్లగొండ : దళిత కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దళితబంధు-2 అమలు చేసేందుకు చూస్తోంది. మొదటి విడతలో నియోజకవర్గానికి వంద మంది లబ్ధిదారులను ఎంపిక చేసి యూనిట్లను గ్రౌండింగ్ చేసిన విషయం తెలిసిందే. ఈసారి జిల్లాలో నియోజకవర్గానికి 1100కుటుంబాలను ఎంపిక చేసే పథకం అమలు చేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది.

2లో...

## ముదిరాజ్ భవనానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ సునీత



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదగిరిగుట్ట మండలం బాపనగూడెంలోని చిన్నకందుకూరు గ్రామంలో రూ.5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ముదిరాజ్ భవనానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపైన ఆటో డ్రైవర్లకు అవగాహన



16లో...

జిల్లా ఎస్పి కె.అపూర్వరావు

ప్రతి వాహనదారుడు లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలి

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

పరిమితికి మించి బడి పిల్లలను ఆటోలో తీసుకెళ్ళకూడదు

## ఎంపిపిపై అవిశ్వాసం

# ఫలించేనా?



16లో...

# సమ్మెతో గ్రామాల్లో స్తంభించిన పనులు

మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. గ్రామపంచాయితీలలో మల్టీపర్పస్ వర్కర్స్ నిరంతర కృషి ఫలితంగానే పారిశుద్యం లేకుండా నివారించగలిగామని గ్రామపంచాయితీలకు ఉత్తమ అవార్డులు రావడం వెనుక కార్మికుల కృషి ఎనలేనిదని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వం రూ. 1000 వేతనం పెంచి చేతులు దులుపుకుందే తప్ప న్యాయపరమైన డిమాండ్లను పరిష్కారానికి చొరవ చూపలేదని కార్మికులు, ఉద్యోగులు వాపోయారు. సమ్మె శిబిరాల వద్ద నినాదాలు చేశారు. రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని గట్టి పట్టుదలతో కార్మికులు సమ్మె చేస్తున్నారు. నెలకు రూ. 9500 వేతనం చెల్లిస్తే ఏ మూలకు సరిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వకపోవడం, చెల్లించే వేతనం సైతం నెల వారీగా ఇవ్వకపోవడంతో కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికులు ఆవేదన చెందారు. గ్రామాల్లో తాము చేస్తున్న పనులకు ఇచ్చే వేతనం ఎంత మాత్రం సబబు కాదంటున్నారు. నెలకు రూ. 25 వేలు వేతనాలు చెల్లిస్తేనే తాము చేసే పనులకు న్యాయం జరుగుతుందంటున్నారు. పలు గ్రామపంచాయితీలలో ఆదాయ వనరులు లేక నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉంటున్నాయని, పనులు మాత్రం చేయక తప్పడం లేదని కార్మికులు ఆవేదన వెల్లబుచ్చారు. వయస్సు మీద పడుతున్నప్పటికీ సర్వీస్ క్రమబద్ధీకరించడం లేదు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికులను నియమించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన కొరవడిందంటున్నారు. జీవో నెంబర్ 60 పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని, జీవో 51ను సవరించడం లేదని, ఎక్స్‌గ్రేషియాలు చెల్లించడం లేదని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించడం లేదని, రోజుకు 8 గంటల పనిదినాలు అమలు చేయడం లేదని కార్మికులు ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన రాజకీయ పక్షాల నాయకులకు వివరించారు. జిల్లాలోని 475 గ్రామపంచాయితీలలో బిల్ కలెక్టర్లు, కారోబార్‌లు, స్వీపర్లు, పంప్‌మెన్‌లు, పారిశుద్య కార్మికులు సుమారు 3 వేల మంది పనిచేసు_్తన్నారు. ఉద్యోగ భద్రత లేక కనీస వేతనాలు చెల్లించక వారు పడుతున్న భాదలు వర్ణనాతీతం. తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు దిగక



తప్పలేదని కార్మికులు స్పష్టం చేశారు. కార్మికుల అక్రమ తొలగింపులు నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. పారిశుద్య కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు దిగడంతో గురువారం గ్రామాల్లో పనులు స్తంభించిపోయాయి. వేకువజామునే కార్మికులు గ్రామపంచాయితీ కార్యాలయాలకు చేరుకుని పనుల్లో నిమగ్నమయ్యేవారు. సమ్మెతో ఉదయాన గ్రామపంచాయితీ కార్యాలయాల తాళాలను తీసే నాథుడే కరువయ్యారు. పంచాయితీ కార్యదర్శులు వచ్చి కార్యాలయాలను తెరవాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలం కావడంతో ప్రస్తుతం పారిశుద్య కార్మికుల అవసరం ఎంతగానో ఉంది. మురుగు కాలువలు, గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంటుంది. వర్షాలకు కొత్త నీరు బావుల్లో చేరుతుంది. వీధులన్నీ వర్షాలకు బురదమయంగా మారుతున్నాయి. ఈ క్రమంలో పారిశుద్య కార్మికుల అవసరం చోటుచేసుకోవడంతో వారు సమ్మెకు దిగడంతో పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ఈగలు, దోమల వ్యాప్తి జరగకుండా నివారణ మందులను పిచికారీ చేయాల్సి ఉంటుంది. గ్రామాల్లో మరెన్నో పనులు కార్మికులతోనే జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించకపోతే గ్రామాల్లో పనులు స్తంభించిపోయి సమస్యలు ఉత్పన్నం అవుతాయని పలు రాజకీయ పక్షాల నాయకులు, సిఐటియు, వ్యవసాయ కార్మిక, రైతు, తదితర సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోనుందో వేచి చూస్తున్నారు.

# క్రీడలు

## స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



**పెన్‌పహాడ్, జూలై 6 ప్రభాతవార్త :** క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి తనయుడు వేమనరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సింగిరెడ్డిపాలెం, దూపహాడ్, లింగాల, న్యూ బ ంజారాహిల్స్ తండా, జలా ్మలకుంట తండా గ్రామాల్లో జిజెఆర్ కప్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిజెఆర్ కప్ క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుని వివిధ స్థాయిల్లో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు షరీఫుద్దీన్, బిట్టు నాగేశ్వరరావు, దారావత్ భిక్షం, దీరావత్ రేషల్, నాగేందర్, గార్లపాటి స్వర్ణ, ఆవుల అంజయ్య, పేర్ల లింగయ్య, నల్లపు శ్రీనివాస్, జడ వీరయ్య, రణపంగ నర్స య్య, రణపంగ సైదులు, గార్లపాటి శివారెడ్డి, రవియాదవ్, హరీష్, మామిడి నవీన్, గుండు సతీష్, పేర్ల శ్రీధర్, ఒగ్గు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు అమలుకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి

దళితబంధులో దళారుల జోక్యం పెరిగిపోయింది. యూనిట్‌కు ప్రభుత్వం రూ.10లక్షలు ఇస్తుండగా రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాలు, నగరం, మున్సిపాలిటీల్లో చోటామోటా నాయకులు ఈ దందాకు తెరలేపినట్లు అమాయకులను ఆసరాగా చేసుకొని యూనిట్ ఇప్పిస్తామని సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మొదటి విడతలోనూ ఎంపికైన లబ్ధిదారుల్లో కొందరు యూనిట్లు అమ్ముకున్నారనే విమర్శలు వచ్చాయి. చాలామంది యూనిట్లు నెలకొల్పి ఆర్థికంగా ఎదుగుతున్నారు. రెండో విడతలో దళారుల బెడద లేకుండా నేరుగా లబ్ధిదారుల సమక్షంలోనే యూనిట్ల ఎంపికపై అవగాహన కల్పించి ఉపాధి కల్పనకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే లబ్ధిదారులకు మేలు జరిగే అవకాశం ఉంది.

### ఎంఎల్ఎల సిఫార్సు..

లబ్ధిదారుల ఎంపిక, తుది ప్రక్రియ స్థానిక ఎంఎల్ఎలు చేయాల్సి ఉంటుంది. వారి సిఫార్సు చేస్తేనే కలెక్టర్ నేతృత్వంలో కమిటీ లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేయనుంది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆమోదించాల్సి ఉంటుంది. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలపై అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

### మార్గదర్శకాలు రావాలి..

దళితబంధు రెండో విడత అమలుపై మార్గదర్శకాలు రావాల్సి ఉంది. లబ్ధిదారుల ఎంపిక ఇతర విషయాలపై నిర్ణయం ఎలా ఉంటుందనేది వాటిపైనే ఆధారపడి ఉంది. దళారుల మాటలు ఎవరూ నమ్మవద్దు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపడతామని అధికారులు చెబుతున్నారు.

## పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**రాజాపేట ప్రభాతవార్త:** అఖిలభారత పద్మశాలి సంఘానికి అనుబంధంగా ఉన్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రూ.10 సభ్యత్వంను గురువారం నల్ల అశోక్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడిపెల్లి శ్రావణ్‌కుమార్, జిల్లా కార్యదర్శిలు గుర్రం సిద్ధి రాములు, బొద్దుల వెంకటేశం, రఘునాధపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి 100 మంది బిఆర్ఎస్‌లోకి చేరిక



**తుర్కపల్లి ప్రభాతవార్త:** మండలంలోని దయ్యం బండ తండం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి 100 మంది కాంగ్రెస్ నాయకులు నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాఊష సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట ఎమ్మెల్యే నివాసం గొంగిడి నిలయంలో టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ.. పార్టీలో కొత్త పాత తారతమ్యాల లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యనఉరకమంలో తుర్కపల్లి మండల ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పిన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు వనగట్ల రాజే నరసయ్య, మాజీ సర్పంచులు హరినాయక్, బాలరాజు, గ్రామశాఖ అధ్యక్షులు మాడవుతు నరేందర్‌నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మరోతూ లక్ష్మణ్‌నాయక్, పాల సంఘం చైర్మన్ మడవుతు మహేందర్, ఏఎంసీ డైరెక్టర్ గోసాని వెంకటేష్, ఉపసర్పంచ్ బసిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకలు తుమ్మల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ సభ విజయవంతంకై సన్నాహక సమావేశం

**భువనగిరి ప్రభాతవార్త:** ఈనెల 8న వరంగల్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయవంతంకై బీజేపీ నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. భువనగిరి నియోజకవర్గం ఇన్చార్జిగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమావేశంకి విచ్చేసి బహిరంగ సభకు భారీ ఎత్తున జనాన్ని తరలించాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. భారీ ఎత్తున జనాన్ని తరలించే బాధ్యతను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి తీసుకున్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి, నరసింగరావు, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ బీజేపీ అధ్యక్షులు పాదరాజు, ఉమా శంకర్‌రావు, బీబీ నగర్ పార్టీ అధ్యక్షులు జంగారెడ్డి పాల్గొన్నారు.



## రాజాపేటలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**రాజాపేట ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిపి కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో రాజాపేటలో ఎంపీడీఓ కార్యాలయం మందు చేపట్టారు. ప్రత్యేకంగా టెంట్ వేసుకొని మండలంలోని జిపి కార్మికులందరూ బైటా యించి దీక్షలో పాల్గొన్నారు. న్యాయం చేయాలం టూ నినాదాలు చేశారు. సమ్మెకు మద్దతు తెలిపిన బీసీ సంక్షేమసంఘం రాష్ట్రకార్యదర్శి జూకంటి ప్రవీణ కుమార్ మాట్లాడారు. తమ న్యాయమైన కోరికలు పరిష్కారం అయ్యేవరకు దీక్షను కొనసాగించనున్నట్లు జీపీ కార్మిక సంఘం నాయకులు మొర్రి యాకయ్య తెలిపారు.



# గంజాయిని తరలిస్తూ... ప్రమాదానికి గురైన కారు

**సుమారు 100 కిలోల గంజాయి స్వాధీనం**

**గాయపడిన వ్యక్తి ఆసుపత్రికి తరలింపు**

**కారు, గంజాయిని వదిలి ముగ్గురు పరారీ**





చిట్యాల రూరల్, జూలై 6 (ప్రభాతవార్త)

గంజాయిని తరలిస్తున్న కారు అదుపు తప్పి చెట్లను ఢీకొన్న ఘటన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీప ంలో గురువార ం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ వైపు నుండి హైద్రాబాద్ వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు వేగంగా వెళ్తూ మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు రాగానే అదుపు తప్పి రహదారి పక్కకు దూసుకెళ్లి చెట్లను ఢీకొట్టింది. దీంతో వెంటనే స్థానికులు గమనించి ప్రమాదం జరిగిన చోటుకు వెళ్తుండగా కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు స్థానికులను చూసి అక్కడి నుండి పరారయ్యారు. దీంతో స్థానికులకు అనుమానం వచ్చి దగ్గరకు వెళ్లి చూడగా కారులో గాయపడిన ఓ వ్యక్తితో పాటుగా కారు వెనుక డిక్కీలో గంజాయి మూటలు ఉన్నట్లు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. కారులో ఉన్న సుమారు 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఈ. రవి తెలిపారు.

# ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి

నడిగూడెం, జూలై 6 (ప్రభాతవార్త)

కుల గణనతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని కులగణన ప్రజాస్వామిక అవసరమని బిసి స ంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. స్థానికంగా గురువారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో జనగణన చేపట్టాల్సి ఉండగా కరోనా కారణంగా వాయిదా వేశారన్నారు. అమెరికా, చైనా, బ్రిటన్, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాల్లో జనాభా లెక్కలు పూర్తి చేశారన్నారు. జనగణనలో కుల గణన చేపడితే జనాభా నిష్పత్తి ప్రకారం సంక్షేమ వాటా దక్కాలని వెనుబడిన వర్గాలు కోరుతున్నాయన్నారు. జరగబోయే సార్వత్రిక దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కులగణనను వాయిదా వేస్తు వస్తుందన్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 25న జరపతలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బిసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల క్రిమిలేయర్ ఎత్తి వేయాలని, ప్రత్యేక మంత్రిత్వశాఖలు ఏర్పాటు చేయాలని, పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు బిసిలకు అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు వెంకటరమణాచారి, వీరయ్య, నాగేశ్వరరావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లావాదేవీలపై అవగాహన ఉండాలి

**....ఎపిఎం యాదయ్య**

దేవరకొండ,6జూలై,(ప్రభాతవార్త):

స్థిరమైన భద్రత సమున్నతమైన ఆర్థిక సేవలు పొందేందుకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ బ్యాంకింగ్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరం అని దేవరకొండ మండల సమాఖ్య ఏపిఎం వడ్లమల్ల యాదయ్య అన్నారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ 2.0 కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వడమటిపల్లి గ్రామ పంచాయితీ స్వయం సహాయక సంఘాల సభ్యులకు,గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత,సామాజిక భద్రత,డిజిటల్ లావాదేవీలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఐకెపి ఆధ్వర్యంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఆధునిక సాంకేతిక బ్యాంకింగ్ రంగ సేవల్లో ఇటీవల పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఏటిఎం, క్రెడిట్,డెబిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి ఎన్నో అందుబాటులోకి వచ్చాయన్నారు.వీటి నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అందుకోసం ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, మోసాలకు గురికాకుండా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలనే లక్ష్యంతో ఆర్బీఐ పెద్ద ఎత్తు



అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ భద్రతకోసం కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర యాదయ్య, సిసి శ్రీను, గ్రామ సంఘం అధ్యక్షురాలు అలివేలు, వివో ఎ.కృష్ణమ్మ, వివిఎల్ఈ మున్ని , మహిళా సంఘం సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

దేవరకొండ,6జూలై,(ప్రభాతవార్త):

క్రమం తప్పకుండా చేసే వ్యాయామం మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మారుస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టనంలోని 10 వ వార్డులో రూ.27.37 లక్షలతో ఏర్పాటు చేస్తున్నఓపెన్ జిమ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో దశలవారిగా అన్నివార్డులలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయనుననట్లు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటి , స్థానిక కౌన్సిలర్ జయప్రకాష్ నారాయణ, కమిషనర్ వెంకటయ్య,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఏఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

దేవరకొండ,6జూలై,(ప్రభాతవార్త):

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని 10వార్డులో అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. చిన్నారులతో ఎమ్మెల్యే సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ వార్డులో అంగన్వాడీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అల్లంపల్లి నరసింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటి , స్థానిక కౌన్సిలర్ జయప్రకాష్ నారాయణ, కమిషనర్ వెంకటయ్య,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఏఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

నడిగూడెం, జూలై 6 (ప్రభాతవార్త)



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. సమస్యల పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, రూ. 10 లక్షలు భీమా సౌకర్యం కల్పించాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని, వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మలె ్ల వెంకన్న, బృందావనపురం సర్పంచ్ బెల ్లంకొండ హనుమయ్య, మాజీ వైస్ ఎంపిపి కొర్లు శ్రీనివాస్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు సమ్మెకు సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర ్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వారి సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు నాగరాజు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతి



నడిగూడెం, జూలై 6 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఆయా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉప ప్రధానిగా దళితుల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల నాగరాజు, కత్తి వెంకటేశ్వర్లు, ఏపూరి పర్వతాలు, మిట్టగణుపుల మోషే, సత్యనారాయణ, అభిమన్యు తదితరులు పాల్గొన్నారు.

## పీవైఎల్ రాష్ట్ర కోశాధికారిగా ధరావత్ రవి ఎన్నిక

మునగాల, జూలై 6 (ప్రభాతవార్త)

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర 8వ మహాసభలను ఈ నెల 4, 5 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో నిర్వహించారు. బుధవారం జరిగిన ప్రతినిధుల మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో రాష్ట్ర కోశాధికారిగా మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన ధరావత్ రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ యువకులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస ్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై యువకులను ఐక్యం చేసి ఉద్ యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని, ఎన్నికలు సమీపిస్తుండడంతో నోటిఫికేషన్ల పేరుతో మరోమారు మోసం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని వాటిని యువకులు, నిరుద్యోగులు తిప్పి కొట్టాలన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, జూలై 6 (ప్రభాతవార్త)

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన సోమనబోయిన మల్లయ్య అకాల మరణం చెందగా గురువారం ఆయన అంతిమ యాత్రలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# 8న కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

కోదాడ రూరల్, జూలై 6 ప్రభాతవార్త

స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8వ తేదీన వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలు డెలైట్, కాప్ జెమిని, టిసిఎస్, విప్రోలలో సాఫ్ట్‌వేర్ ఉద్యో గాల కోసం, బ్యాంకింగ్ ఉద్యోగల కోసం హెచ్ఎస్‌బిసి మోర్గాన్ స్టేట్ స్ట్రీట్‌లో ఉద్యోగాల కొరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలకు కనీసం 50 శాతం మార్కులు కలిగి ఉన్న బిటెక్, డిగ్రీ పూర్తి చేసుకున్న, చివరి సంవత్సరం చదువుతున్న విదా ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు 26 సంవత్సరాలకు మించి వయస్సు మించి ఉండకూడదని తెలిపారు. జీతం ప్యాకేజి ఏడాదికి రూ. 3 లక్షల నుండి 8 లక్షల వరకు ఉంటుందని తెలి పారు. అదే విధంగా ఈ నెల 10వ తేదీన డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగాల కోసం బిఎస్‌సిలో కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా(బిజెడ్‌సి లేదా ఎంపిసి) ఉండి 2022-23 విద్యా సంవత్సరంలో బిఎస్‌సి పూర్తి చేసుకుని 10, ఇంటర్, డిగ్రీలో 60 శాతం మార్కులు కలిగి ఉన్న వారు ఉద్యోగాలకు అర్హులన్నారు. జీతం ఏడాదికి రూ. 2.10 లక్షలు ప్యాకేజి ఉంటుందని, లక్ష రూపాయల ఇన్స్యూరెన్స్ సదుపాయం ఉంటుందన్నారు. తగ్గింపు ధరలతో క్యాంటీన్‌లో భోజన వసతి, ప్రయాణ సౌకర్యం ఉంటుందని ఈ అవకాశాన్ని కోదాడ, చుట్టుపక్కల గ్రామాల యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# హోల్డ్‌లో పెట్టిన రైతుల అకౌంట్‌లను రిలీజ్ చేయాలి

అనంతగిరి, జూలై 6 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు ఆసరాగా రైతుబంధు పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఇందులో భాగంగా కేవలం నేరుగా రైతుకు అందుబాటులో ఉండే విధంగా వారి అకౌంట్‌లో ఇట్టి రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 5 వేల చొప్పున పెట్టుబడి సాయం కింద తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ ఇట్టి రైతుబంధు ద్వారా వచ్చిన పెట్టుబడి మొత్తాన్ని బ్యాంకు వారు వారి అవసరాల నిమిత్తం అనగా వివిధ లోన్ల కోసమని రైతులు సాయం కింద తీసుకున్న వాటి కింద వడ్డీల కింద జమ చేయడం జరుగుతుందని, రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం కేవలం వారి అవసరాలకు మరలా తిరిగి అకౌంట్‌లను హోల్డ్‌లో పెట్టి రైతులకు సాయం అందకుండా చేస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇస్తూ రైతులకు మేలు చేకూర్చే విధంగా ఇట్టి పెట్టుబడి



సాయంను నేరుగా వారికి ఇచ్చేటట్లుగా పూర్తి ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ రైతులు కోరుతూ బ్యాంకర్లను స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని మండల పరిధిలోని తెల్లబండ తండాకు చెందిన గుగులోతు బోడక అన్నారు. ఈ విషయమై ఎస్‌బిఐ బ్యాంకు మేనేజరును వివరణ కోరగా ఆమె ఎవరో తెలియదని, నేడు బ్యాంకుకు వచ్చి తెలుసుకోవాలని వారు కోరారు. ఎందుకు జమ కావడం లేదో పరిశీలించి చెబుతానని తెలిపారు.

# ఐక్యంగా సంఘాన్ని బలోపేతం చేసుకుందాం

కోదాడ టౌన్, జూలై 6 ప్రభాతవార్త

సభ్యులందరి సహకారంతోనే సంఘం అభివృద్ధి బాటలో పయనిస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రథమ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ కోదాడను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు సభ్యులందరూ కృషి చేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా 2022-23 సంవత్సరానికి గాను జమా ఖర్చుల వివరాలను చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్లు కొట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం సంఘ




అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి యర్రంశెట్టి లక్ష్మీనర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్‌రావు, చిగురుపాటి వరప్రసాద్, ఎం. వెంకటేశ్వరరావు, రఘు, గడ్డం నర్సయ్య, శోభారాణి, సోమయ్య, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

అనంతగిరి, జూలై 6 ప్రభాతవార్త



తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం జెఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 19 గ్రామపంచాయితీల సిబ్బంది సమ్మె నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఆదివారం, పండుగ రోజు సెలవు దినంగా ప్రకటించాలని, గ్రామపంచాయితీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు రూ. 19,500 చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుగు సత్యనారాయణ, సోమపంగు రాధాకృష్ణ, గుండు సురేష్, దేగ హనుమంతు, నెమ్మాది ఉపేందర్, హనుమంతు, భాస్కర్, వెంకటేశ్వర్లు, పద్మ, శ్రావణ్, కిరణ్, మట్టపల్లి వీరబాబు, ప్రసాదు, రాములు, చందర్‌రావు, ఉపేందర్, నర్సయ్య, వెంకటేశ్వర్లు, ఎర్రయ్య, తమలపాకుల విజయ్, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

మునగాల, జూలై 6 ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఎంపీడీవో కార్యా లయం వరకు ర్యాలీ నిర్వహించి సమ్మెబాట పట్టారు. సమ్మెకు మద్దతుగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని, మల్టీపర్పస్ వర క్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియ మించా లన్నారు. పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ కార్మికుల సంఘం ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మండల అధ్యక్షుడు వాసి మేకల వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎం. వె ంకన్న, నరసయ్య, రవి, పరశురాములు, ముత్తయ్య, సైదులు, గోపిరెడ్డి, రాజ్‌కుమార్, మల్సూరు, రాజేష్, వెంకన్న, రాజు, సీతారాములు, నాగేంద్ర, పార్వతి, రేణుక, ఉదయమ్మ, మరియమ్మ, రాములమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.




## కోదాడ




# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

కోదాడ రూరల్, జూలై 6 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బాబూ జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు మరువలేనివని పలువురు పట్టణ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు, బడుగు బలహీన వర్గాలకు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. బలహీనవర్గాల అభివృద్ధికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవుదొడ్డి ధనమూర్తి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, కొల్లా కోటిరెడ్డి, సైదానాయక్, దావల్, కలకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

కోదాడ టౌన్, జూలై 6 ప్రభాతవార్త



అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వందిరి నాగిరెడ్డి అన్నారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోస ం నవభారత నిర్మాణంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క రు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యా సంస్థల సీఈవో ఎస్ఎస్‌రావు, నాయకులు జలంధర్, రాజేష్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోదాడ రూరల్, జూలై 6 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిపి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం తాత్సారం చేయకుండా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికుల్లాగా గ్రామపంచాయితీ కార్మికులకు కూడా రూ. 19500 జీతం ఇవ్వాలని, రూ. 10 లక్షలు భీమా సౌకర్యం కల్పించాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని, కారోబార్, బిల్ కలెక్టర్ సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. రోజుకు 8 గంటల పని విధానం అమలు చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

*తుంగతుర్తి 06 ప్రభాతవార్త*



దేశం కోసం భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల కోసమే కాదు అన్ని వర్గాల వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేశం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, చెరుకు పరమేష్, పులుసు వెంకటనారాయణగౌడ్, ఆకారపు భాస్కర్, జలందర్, గోపగాని వెంకన్న, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*నాగారం 06 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఈదుల మల్లయ్య మరియు ఈటూరు గ్రామానికి చెందిన పేరాల సోమలక్ష్మి ఇటీవల మరణించ డంతో గురువారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ వారి కుటుంబాలను సందర్శించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌలి, నాగారం మండల రైతు బంధు కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, మార్కెట్ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, నాగారం మండల ఉపాధ్యక్షులు బాలమల్లు, మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, బిఆర్ఎస్ మండల నాయకులు కూరం వెంకన్న, శీల యాదగిరి, పేరాల యాదగిరి, సుధాకర్‌రెడ్డి, యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు గొడిశాల యాదగిరి, వీరన్న, నరేష్, విష్ణు, నాగరాజు, నర్సయ్య, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని అంబేద్కర్ నగర్ 13వ వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షల వ్యయంతో మన ఊరు-మన బడి అభివృద్ధి కార్యక్రమంలో జరిగిన పలు అభివృద్ధి పనులను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య అభివృద్ధి కోసం గ్రామాల్లోని పాఠశాలలను మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తుందని అన్నారు. పాఠశాలల్లో మెరుగైన విద్య అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్లు సరిత, బత్తుల శ్రీను, అనసూయ, కమిషనర్ దండు శ్రీను, పిఆర్ఏఈ రవికుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



గ్రామపంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మండల పరిషత్ కార్యాలయం ముందు గురు వారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మద్దతు తెలిపారు. ఈ కార్య క్రమంలో రాజు, సైదులు, వెంకన్న, నరేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

*నూతనకల్ 06 ప్రభాతవార్త*



తెలంగాణ గ్రామపంచాయతీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గ్రామపంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది కారోబార్స్, బిల్ కలెక్టర్, వాటర్‌మెన్ మరియు సఫాయి కార్మికులను పర్మినెంట్ చేయాలని, తమ జీతాలు పెంచాలని నూతనకల్ మండల గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి సాంబయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నెల్లుట్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకన్న, హరిబాబు, సందీప్, హుస్సేన్, ఎల్లయ్య, శ్రవణ్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*జాజిరెడ్డిగూడెం 06 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. గురువారం మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాకారులు కళాజాత కార్యక్రమం నిర్వహించారు. హరితహారం, సీజనల్ వ్యాధుల పట్ల ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకానున్న ఎమ్మెల్యే

*అడ్డగూడూరు 06 ప్రభాతవార్త*



మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హాజరవుతున్నట్లు అడ్డగూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మడి ప్రభాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌళ్లరామారం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించిన మౌలిక వసతులను ప్రారంభించి అనంతరం కంచనపల్లిలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో పార్టీ కార్యా లయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోకవర్గ ఇన్‌చార్జి కడియం రామ చంద్రయ్య మాట్లాడుతూ ముఖర్జీ ఆశయాలను సాధించడానికి భార తీయులందరు కంకణబద్ధులై ఉండాలన్నారు. మోడీ ప్రభుత్వం శ్రీకరణ శుద్ధిగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అయోధ్య, శ్రీనివాస్‌రెడ్డి, దీన దయాళ్, వెంకన్న, యాదగిరి, కడియం సోమన్న, నాగు వెంకన్న, వెంక టేశ్వర్లు, మల్లయ్య, మూల వెంకన్న, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

*తుంగతుర్తి 06 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన వంద మంది కార్యకర్తలు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏసమల్లా సుశీల సామెల్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, ఎంపిటిసి కలకొట్ల అలైజర్, గ్రామ అధ్యక్షులు జటంగి రవి, మండల ఉపాధ్యక్షులు రాములు, మల్లయ్య, వెంకన్న, సుధాకర్ మహేందర్, వార్డు సభ్యులు నరేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో గ్రామపంచాయతీ సిబ్బంది

*అడ్డగూడూరు 06 ప్రభాతవార్త*



గ్రామపంచాయతీలో పనిచేసే పారిశుధ్య కార్మికులు, కారోబార్‌లు తమ డిమాండ్ల సాధన కోసం గురువారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బోనాల మల్లయ్య, బోనాల శివ, మందుల మల్లేష్, లింగాల సోమన్న, నాగులపల్లి బీరప్ప, మందుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భిక్షంరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

*నూతనకల్ 06 ప్రభాతవార్త*



సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సామ భిక్షంరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మృతదేహంపై పార్టీ కండువా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మహేశ్వరం చంద్రకళ, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, కట్ల మల్లారెడ్డి, బొడ్డుపెల్లి అంజయ్య, జటంగి గణేష్ యాదవ్, వెంకటేష్, వెంకన్న, కోటిరెడ్డి, కేశవచారి, మధుసుధన్‌రెడ్డి, సాయి, పుల్లారెడ్డి, ఉప్పల్‌రెడ్డి, రమేష్ తదితరులు నివాళులర్పించారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## : బొప్పని పద్మ

*కేతేపల్లి, జులై 6, (ప్రభాతవార్త):*

ఎండ్ల తరబడి వెట్టిచాకిరి చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కేతేపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు ధర్నాలు పాల్గొని వారి ఉద్దేశించి ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం లో గ్రామాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో గ్రామంలో పట్టి ఉన్న మలినాన్ని శుభ్రం చేస్తూ ప్రజల్ని రక్షించ డంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు సరైన వేతనాలు లేక అర్ధ ఆకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం




రాగానే అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టింగ్ ఔట్సోర్సింగ్ వెట్టిచాకిరిలో ఉన్న ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి తొమ్మిదున్నర సంవత్సరాలు గడుస్తున్న నేటికి వారి సమస్యలను పరిష్కరించక పోగా వారికి ఉద్యోగ భద్రత లేదని అన్నారు. ముఖ్యంగా ప్రమోషన్లు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కోరారు. ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానము రద్దు చేస్తూ వారి జీవితాలకు రక్షణ కల్పించి ఎన్నికల్లో ఇచ్చిన కెసిఆర్ వాగ్దానాలను నిలబెట్టు కోవాలని వారి సమస్య లను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తం గా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని గ్రామపంచాయితీ కార్మికుల్ని నిర్లక్ష్యం చేస్తే గ్రామాల్లో సమస్యలు పెరిగిపోతాయని గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ వెంకులు, జిల్లా ప్రధానకార్యదర్శి నారీ ఐలయ్య, సంఘం నాయకులు జెవిసి మండల అధ్యక్షులు ఏ కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఈ ఆశీర్వాదం, కోశాధికారి యం. సైదులు, లింగయ్య, వెంకటయ్య, రాములు, శ్రీను, మల్లేషం, లింగమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నచ్చి బిఆర్ఎస్‌లో చేరిక

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

### కొప్పోలు గ్రామంలో 50 కుటుంబాలు చేరిక

*కేతేపల్లి, జులై 6, (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్‌లో గురువారం చేరారు. గ్రామంలో రూ. 10లక్షల రూపాయలతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే మార్గదర్శనీయమని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ పాలన రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషముగ ఉన్నారన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో దుర్గం శ్రవన్‌కుమార్, దోరేపల్లి ప్రశాంత్, బచ్చలకూరి అనిల్,



బచ్చలకూరి భాస్కర్, చెడుపల్లియేసు, దోరేపల్లి బుచ్చయ్య, నక్కల నాగార్జున, ఎస్.కె. నాగుల్‌మీరా, చలకాని సైదులు, ఆలకుంట్ల నరేష్ ఉన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పిటిసి బొప్పని స్వర్ణ లత సురేష్, మండలపార్టీ అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బంటు మహేందర్, సర్పంచ్ చింతమల్ల అశ్విన్ రాజ్, కప్పల చిరంజీవి, కొమిరిశెట్టి నరేష్, మట్టిపల్లి నాగరాజు, ఆలకుంట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### ....టిపిఆర్‌పిఏ నిరసన

*చండూరు,6జూలై,(ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష వైఖరి ప్రదర్శిస్తోందని టిపిఆర్‌పిఏ జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ అన్నారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి తీర్మానం మేరకు రాష్ట్ర వ్యాప్త మూడుదశల పోరాట కార్యక్రమంలో భాగంగా టాప్రా అధ్యక్షంలో గురువారం చండూరులోని ఎస్‌టివో కార్యాలయం ముందు పెన్షనర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉప కోశాధికారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, మధ్యంతర భృతి, హెల్త్ స్కీంకింద కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం, ఈపిఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని, ప్రతి జిల్లాలో వెల్నెస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మెడికల్ అలవెన్స్ పెంచాలని, స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి ఇంక్రిమెంట్లు, పిఎఫ్‌ఆర్‌డిఏ రద్దు, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,




గ్రాట్యుటి 20ల రూపాయలు 2016నుండి అమలుచేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ పెన్షనర్ల జీవన భృతిపై ఆదాయపన్ను రద్దుచేయాలని, కోల్ మైన్స్ పెన్షనర్లకు పెన్షన్ 15వేలుగా నిర్ణయించి డిఆర్‌లు అమలు వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వం పెన్షన్‌దారులకు అదనపు పెన్షన్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు టాప్రా కన్వీనర్ కట్ల జగన్నాధం, జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, నల్లగొండ డివిజన్ గౌరవాధ్యక్షులు గుండాల భిక్షమయ్య, జిల్లా నాయకులు ఎ.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# మోహన్‌రెడ్డి మృతి బాధాకరం

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చందంపేట,6జూలై,(ప్రభాతవార్త):*

చందంపేట మండలం పొల్లేపల్లి గ్రామానికి చెందిన పల్లా మోహన్‌రెడ్డి మృతి బాధాకరం అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండలం లోని పొల్లేపల్లి గ్రామంలో మోహన్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఎమ్మెల్యే వారిలో మనో ధైర్యాన్ని నింపారు. మోహన్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్‌హ మోహన్ కృష్ణ, పగిళ్ల మహేష్, గన్నెబోయిన మల్లేష్‌యాదవ్, విఠల్ రెడ్డి, రమేష్, శోభన్, కుమార్, పెద్దలు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# నక్షబాటను పునరుద్ధరించాలి

### ...కావలి ఆంజనేయులు

*చండూరు రూరల్,6జూలై,(ప్రభాతవార్త):*

మాదన్న చెరువునుండి కోటయ్య గూడెం గ్రామం మీదుగా ఉడతలపల్లి గ్రామ స్టేజి వరకు ఉన్న పాత నక్షబాను పునరుద్ధరించాలని ఉడతలపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి కావలి ఆంజనేయులు అధికారులను కోరారు. ఈ నక్షబాట 234 సర్వే నెంబర్‌లో మొదలై 163,164 సర్వేనెంబర్లనుండి పోతుందని, కోటయ్యగూడెం, ఉడతలపల్లి గ్రామాలలో రామాలయాలు నిర్మించి నందున ఈ బాటను ఏర్పాటు చేస్తే ప్రజలు దేవాలయాలను దర్శించు కోవడానికి సులువుగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ బాటను కొందరు ఆక్రమించారని అధికారులు సర్వేచేసి, బాటను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని బాటను యదావిధిగా కొనసాగేలా చూడాలని కోరారు.

# మృతుడికి నివాళులర్పించిన

### .....పిసిసి సభ్యులు జాలె నర్సింహారెడ్డి

*చందంపేట,6జూలై,(ప్రభాతవార్త):*



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లా మోహన్ రెడ్డి మృతి బాధాకరం అని పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి పల్లా మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పొల్లేపల్లి గ్రామంలో మోహన్‌రెడ్డి మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఓదార్చారు. ఆయనవెంట చందంపేట జెడ్పీటిసి నేనావత్ బుచ్చి లచ్చిరాంనాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు రాజేందర్‌రెడ్డి, మానవత్ తండా సర్పంచ్ లోకేష్ నాయక్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర్యనాయక్, చంద్రునాయక్ తిరుపతిరెడ్డి, జుల్యానాయక్, రమేష్‌నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు సాయి రాథోడ్, పగిల్ల శివ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# జిల్లా సహకార బ్యాంకులను రాష్ట్ర సహకార బ్యాంకులో విలీనం చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*




నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద నల్లగొండ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షములో సహకార వ్యవస్థలో ఉన్న సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశము నిర్వహించినారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ జిల్లా సహకార బ్యాంకులను రాష్ట్ర సహకార బ్యాంకులో విలీనంచేయాలని సహకార బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాలు సరిపడా మూలధనాన్ని సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బ్యాంకుల ఉద్యోగుల సంఘాల నాయకులు రాజశేఖర్‌రెడ్డి, యాదయ్య, మల్లయ్య, సంధ్య, సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు షేక్ అలీమ్, సుగన్‌కుమార్, రాజు, మల్లికార్జున్, రవిందర్, అనిల్, రవిచందర్, రాగిణి, రఫి, జయయ్య, రజియొద్దిన్, ప్రవీణ్ మరియు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె సైరన్ మోగె

***గుర్రంపోడ్, జులై 6, ప్రభాతవార్త:***

గుర్రంపోడ్ మండల కేంద్రం యంపిడిఓ కార్యాలయం ముందు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని గురువారం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మెకు దిగారు.సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈసందర్భంగా గుర్రంపోడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో గ్రామపంచాయతీ ఉద్యోగ సిబ్బం దిలు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా గ్రామపంచాయితీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు. గ్రామపంచాయితీలో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతనం రూ. 19వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. విధుల్లో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని తెలిపారు. జీవో నెంబర్ 51ని సవరించాలని కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాదభీమా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

***చింతపల్లి,6జులై,ప్రభాతవార్త:***



అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ సుగుణ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలలో ఆమె ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకున్నప్పుడే తల్లికి ,చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కారళీక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ,ఆర్.పద్మావతి,అంజలి, వి.పద్మావతి, హెల్పర్స్ హసీనా, పుల్లమ్మ, సల్మా, తల్లులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కన్నా అన్నదానమే మిన్న

***చింతపల్లి,6జులై,ప్రభాతవార్త:***



అన్ని దానాలలో అన్నదానం గొప్పదని,చింతపల్లి బజరంగ్‌దళ్ మండల కన్వీనర్ సోమరాజు ప్రదీప్ అన్నారు. మండలకేంద్రంలోని వృద్ధాశ్రమంలో గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.అదేవిదంగా మర్రిగూడ గ్రామ భారతిలోని విద్యార్థులకు నోట్‌బుక్స్ మెటీరియల్ పంపిణి చేసినట్లు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమం తన పుట్టినరోజు సందర్భంగా నిర్వహించడం సంతోషకరమని, మండల బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్‌యాదవ్, బొడ్డు మహేష్, కంచుకట్ల వినోద్, గజ్జ అభినవ్, కుందేళ్ల శ్రీశైలం, యాచరాపు ఆంజనేయులు, కొప్పు నరేష్, కొప్పు మహేష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కడారి అంజయ్య యాదవ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంచికంటి వెంకటేశ్వర్లు

**గుర్రంపోడ్, జులై 6, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కడారి అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలలో పాల్గొని శాలువాతో సత్కరించి ఎంపిపి మంచికంటి



వెంకటేశ్వర్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పిట్టలగూడెం సర్పంచ్ పోలే రామచంద్రం, ఎడవల్లి విజయ్, పంగ లక్ష్మణ్, లింగాల పెద్దులు, పగడోజు నాగార్జునచారి, కుంటిగొర్ల మారకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు ప్రారంభం


***నాగార్జునసాగర్, జులై6, ప్రభాతవార్త:***



పిఆర్‌టియు టిఎస్ నాగార్జునసాగర్ పట్టణ శాఖ అధ్వర్యంలో 2023 24 సంవత్సరపు సభ్యత్వ నమోదు వారోత్సవ కార్యక్రమం గురువారం పైలాన్ కాలనీలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి వాటి పరిష్కారంలో పిఆర్‌టియు టిఎస్ ఎల్లప్పుడు ముందుంటుదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు యం.ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఎ.లచ్చుమ, గౌరవాధ్యక్షులు యన్.రాజయ్య, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పెద్దవూర ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు వి.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డి.వీరారెడ్డి, ప్రసన్న కుమారి, నిర్మల కుమారి, వనజ కుమారి, అరుణ, శ్రీనివాస్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

***చిట్యాల, జూలై 6 ప్రభాతవార్త***



గత సమ్మె పోరాటాల ఫలితంగా గ్రామపంచాయితీ కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. సమ్మె చేసే ప్రతిసారి ప్రభుత్వం కార్మికులను మభ్యపెట్టి విరమింపజేస్తుందని విమర్శించారు. కనీస వేతనం రూ. 19 వేలు ఇచ్చేంత వరకు, సమ్మె డిమాండ్లను అమలు చేసేంత వరకు గ్రామపంచాయితీ కార్మికులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికల గోపాల్, చిట్టి, శ్రావణ్‌కుమార్, యోధ ఉయ్యాల లింగస్వామిగౌడ్, నాగిల్ల యాదయ్య, బెల్లపు అశోక్, రొయ్య అంజయ్య, పబ్బు చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకు నివాళులు అర్పించిన మాజి జడ్పీటిసి

***నార్కట్‌పల్లి, జులై 6 ప్రభాతవార్త***

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన సోమనబోయిన మల్లయ్య అకాల మరణం చెందడంతో గురువారం నార్కట్‌పల్లి మాజి జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్



ఆయన మతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

***చిట్యాల, జూలై 6 ప్రభాతవార్త***

మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరవు తున్నట్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సమా వేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## మాస శ్రీనివాసులును పరామర్శించిన కొప్పు భాష

***చిట్యాల, జూలై 6 ప్రభాతవార్త***



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. నకిరేకల్ వెళ్తున్న ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పు భాష శ్రీనివాస్‌ను గురువారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన వెంట ఏలూరు శ్యామ్, చికిలంమెట్ల అశోక్, మైల నర్సింహ, ప్రభాకర్, పల్లె వెంకన్న, గంజి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## దళిత సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి


***చిట్యాల, జూలై 6 ప్రభాతవార్త***



మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో చిట్యాలలో ఘనంగా నిర్వహించారు. మహనీయుల విగ్రహాల వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి దళిత సంఘం రాష్ట్ర నాయకులు పోకల దేవదాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల లింగం, జంపాల వెంకన్న, ఏర్పుల సైదులు, జిట్టా శేఖర్, సుంచు సైదులు, గాలి వెంకటయ్య, దళిత మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారం

***చిట్యాల, జూలై 6 ప్రభాతవార్త***



పదవ తరగతి పరీక్షల్లో తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక కాంగ్రెస్ నాఇయకులు కొరివి వెంకన్న తన త ండ్రి బుచ్చయ్య జ్ఞాపకార్థం నగదు పురస్కారాన్ని అందజేశారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఊట్కూరు వినయ్‌కుమార్‌కు గురువారం జరిగిన కార్యక్రమంలో రూ. 25 వేల నగదును అందజేశారు. గత సంవత్సరం నుండి నగదు ప్రోత్సహిస్తున్నానని ఇకపై భవిష్యత్‌లో కూడా ఇదే ఆనవాయితీని కొనసాగిస్తానని ఈ సందర్భంగా కొరివి వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోగికార్ మాధవి, ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్య నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్మడి వెంకన్న, బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 9వ విడత హరితహారాన్ని పకడ్బందిగా నిర్వహించాలని



**- జిల్లా లక్ష్యసాధనకు అన్నిశాఖల అధికారులు పనులు ప్రారంభించాలి**

**- హరితహారంలో అలస్వతం వహిస్తే చర్యలు తప్పవు**

**- జడ్పీసీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి**

**పెద్దఅడిశర్లపల్లి, జూలై 06, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 9వ విడత హరితహారం కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలంలోని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా జడ్పీసీఈవో ప్రేమ్‌కరణ్‌రెడి్డ అన్నారు, గురువారం నాడు మండల కేంద్రంలోని వన నర్సరీలోని మొక్కలను పరిశీలించి మండలంలోని మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలసుకోవడం జరిగింది, పిఏపల్లి వన నర్సరీ ఆవరణంలో జడ్పీసీఈవో చేతుల మీదగా అధికారులు మొక్కలను నాటించినారు, అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించిడంతో పాటు అన్నిశాఖల అధికారులతో ప్రత్యేకమైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని హరితహారాన్నికి సంబందించిన పనుల గురించి అధికారులతో సమీక్ష సమావేశంలో మండలంలోని శాఖల వారిగా టార్గెట్‌లు ఇప్పటి వరకు జరిగిన పనుల గురించి తెలుసుకోవడం జరిగింది, గ్రామాలలో మొక్కలు నాటాడాన్ని అనుకూలమైన ప్రదేశాల అన్నింటిని గుర్తించి విరివిగా మొక్కలను నాటాలని అన్నారు, మండలంలోని అన్నిశాఖల అధికారులు తమకు కేటాయించిన టార్గెట్‌లను పూర్తి చేసినప్పుడే జిల్లా లక్ష్యసాధన నేరవేరుతుంది అని అన్నారు, గ్రామాలో క్రింది స్థాయిలో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులతో భాగస్వాము లై అనుకూలమైన ప్రదేశాలను గుర్తించాలని ఆయన తగు సూచనాలు చేశారు. గత హరితహారం కార్యక్రమంలో మండలంలో రోడ్లకు ఇరుపైపుల నాటిన మొక్కలు ఏంతో ఆనందాన్ని కలిస్తుందని ఆయన సంతోషన్ని వ్యక్తం చేయడంతో పాటు అధికారులను ఆభినందించారు. 9వ విడత హరితహారంలో అధికారులు ప్రజలు, ప్రజాప్రతినిదులను అందరిని బాగస్వాములు చేసి మండల లక్ష్యసాధనతో పాటు జిల్లా లక్ష్యసాధనను చేరేకోవాలని అన్నారు, హరితహారం కార్యక్రమంలో అధికారులు అలస్వతం వహిస్తే సంబందించిన వారిపై కఠనమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపిడివో మోహన్‌రెడ్డి, ఎపివో శ్రీనివాస్, టిఏలు దశరదరెడ్డి, గిరి, కృష్ణయ్య, రవి, అలివేలు, పంచాయతీయ కార్యదర్శులు, ఫీల్డ్‌అస్థిసెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ ఎస్‌ఐగా హరికృష్ణ బాధ్యతలు



**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 6 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ ఎస్‌ఐగా హరికృష్ణ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్‌ఐగా పని చేసిన కట్ట వెంకటరెడ్డి సూర్యాపేట వీఆర్‌కు బదిలీ చేస్తూ గురువారం సూర్యాపేట ఎస్‌పీ రాజేంద్రప్రసాద్ ఐపిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ హరికృష్ణ మాట్లాడుతూ గతంలో నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి, సూర్యాపేట జిల్లాలో నాగారం, మోతె, ఆత్మకూర్(ఎస్) పోలీస్‌స్టేషన్లలో పని చేశారన్నారు. అదేవిధంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కష్టపడతానన్నారు.

# ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన ఎంపిటిసిలు



**మర్రిగూడ, జూలై 6 ప్రభాతవార్త :** మర్రిగూడ ఎంపిపి మెందు మోహన్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానానికి గాను మండలంలోని 8 మంది ఎంపిటిసిలు గురువారం దేవరకొండ ఆర్డీవో గోపిరాంనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని తిరుగండ్లపల్లి, శివన్నగూడెం, అంతంపేట, మర్రిగూడ, లెంకలపల్లి, రాంరెడ్డిపల్లి, ఖుదాభక్షుపల్లి, దామెర భీమనపల్లి గ్రామాలకు సంబంధించిన ఎంపిటిసిలు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎంపిపి మెందు మోహన్‌రెడ్డి ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ అవిశ్వాస తీర్మానానికి పూను కున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు గండికోట రాజమణి, దాసరి మమత, నేనావత్ బంతిలాల్, కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఏర్పుల శ్రీశైలం, వెన్నమనేని శోభ, తుమ్మల వరప్రసాద్, నిలివేరు విష్ణు ఉన్నారు.

# జాన్‌పహాడ్ రోడ్డులో నిర్మాణాల తొలగింపు



**- పోలీస్ పహారాలతో తొలగింపు**

**నేరేడుచర్లటౌన్ జూలై 6 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మున్సిపాల్టీ ఆధునీకరణలో భాగంగా గురువారం మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో జాన్‌పహాడ్ రోడ్డులోని నిర్మాణాలను జెసిబిలతో తొలగించారు. మున్సిపాల్టీలోని ప్రధాన రహదారుల అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరుకాగా ఇప్పటికే రామాపురం రోడ్డును 40 అడుగులు, పాత నేరేడుచర్ల రోడ్డును 40 అడుగుల చొప్పున విస్తరణ చేసి మురుగు కాలువలు నిర్మించారు. జాన్‌పహాడ్ రోడ్డు రహదారికి ఇరువైపులా 33 అడుగుల చొప్పున 66 అడుగుల విస్తరణ పనులు చేపట్టారు. ఇప్పటికే కొంతమంది దుకాణాదారులు 33 అడుగుల మేర తొలగించుకొని నిర్మాణాలు చేపట్టుకోగా, కొంతమంది దుకాణాదారులు నిర్మాణాలను తొలగించుకోకపోవడంతో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, మేనేజర్ అశోక్‌రెడ్డి, నేరేడుచర్ల ఎస్‌ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్, పాలకీడు, గరిడేపల్లి ఎస్‌ఐలు మరో 50మంది పోలీస్ సిబ్బందితో 6 జెసిబిలతో రహదారికి 66 అడుగుల వెడల్పు మేరకు నిర్మాణాలను తొలగించారు. కొంతమంది సందిగ్ధంలో ఉండి తొలగించుకోకపోవడంతో నేడు అధికారులు పూర్తిస్థాయిలో నిర్మాణాలు తొలగించడంతో రహదారి విస్తరణ పనులు వేగవంతంగా జరిగే అవకాశం ఉంది.



# మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి

**ఎమ్మెల్యే భాస్కర్‌రావు**



**మిర్యాలగూడ క్రైం, జూలై 6 ప్రభాతవార్త :** మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 39 మందికి మంజూరైన రూ.50లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భాస్కర్‌రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి బాలకృష్ణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, పోకల విద్యరాజు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధసమితి సభ్యులు కుందూరు వీరకోటిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, బిఅర్‌ఎస్ నాయకులు ఎండి యూసుఫ్, చిట్టిబాబు, మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య, కరుణాకర్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, జేరిపోతుల రాములుగౌడ్, ఎండి షోయబ్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్లు, అయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాలపాడు హత్యకేసులో నిందితుల అరెస్టు

**అవహేళన చేశాడని అంతమొందించారు**

**వివరాలు వెల్లడించిన సిఐ గాంధీనాయక్**



**త్రిపురారం, 6జులై, ప్రభాతవార్త:** ట్రాక్టర్ షోరూంలో సేల్స్‌మెన్ ఉద్యోగం చేస్తూ, విధుల్లో భాగంగా రైతులను, వినియోగదారులను కలవవలసిన తను తమ కంపెనీ ట్రాక్టర్ విక్రయాలపై రైతులకు వివరిస్తుండగా, మాట్లాడిన మాటతో రైతుని బలిగొన్న ఘటనపై గురువారం నిందితులను అరెస్టు చేశారు. హాలియా సిఐ గాంధీనాయక్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ మండలం బి అన్నారం గ్రామానికి చెందిన రాందేని శివ సోనాలి ట్రాక్టర్ షోరూం హాలియా బ్రాంచినందు సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడని, అతని విధుల్లో భాగంగా గత నెల 29వ మండలంలోని అల్వాల్‌పాడు గ్రామానికి తన మిత్రుడు పేరూరు శివతో కలిసి వెళ్లి తమ కంపెనీ ట్రాక్టర్‌పై ప్రచారం నిర్వహిస్తుండగా , అదే గ్రామానికి చెందిన మృతుడు బొలిగొర్ల వెంకన్న నిందితుడిని ఉద్దేశించి 100,200లకు ఆశపడే బ్రోకర్లు, మాకు మాయమాటలు చెప్పి ట్రాక్టర్లు కొనేలా చేస్తారు, మీ మాటలు ఎవరు నమ్ముతారు, కిస్తీలు కట్టలేక మేము చావాలి అంటూ పలువురిలో అవహేళన చేశారనే కక్షతో కోపోద్రిక్తులైన నిందితులు మృతుడిని ఏమనకుండా అదను కోసం చూశారు. ఎలాగైనా అతనిని అంతమొందించాలని తలంపుతో ఊరి చివర బండి ఆపుకుని అతనికోసం ఎదురు చూశారు. కొద్దిసేపటి తరువాత ఉదయం 11:30కి మృతుడు మరో వ్యక్తితో కలిసి ద్విచక్రవాహనంపై వెనుక కూర్చుని తుంగపాడు వైపు వెళుతుండగా ,నిందుతులు మృతుని బండి ఆపే ప్రయత్నం చేయగా ,బండి నడుపుతున్నవ్యక్తి ఆపకపోవడంతో ఏ-1 రాందేని శివ కత్తితో మృతుడి మెడ, చాతి, వీపుపై పొడిచి చంపేసి ,గుంటూరుకు పారిపోయారని, ఇంతకాలం అక్కడే ఉన్న నిందితులు ఈనెల5 మంగళవారం సాయంత్రం 4గంటల సమయంలో నిందులు బైక్‌పై తమ ఇండ్లకు వెళుతుండగా మిర్యాలగూడ మండలం తుంగపాడు సెంటర్‌లో వారిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్‌ఐ గుండు శోభన్‌బాబు, హెడ్‌కానిస్టేబుల్ బొంగరాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# మా ఎమ్మెల్యేను విమర్శిస్తే ఖబర్దార్

## – దళిత ద్రోహి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
## – ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ నాయకుల ధ్వజం

**భువనగిరి, ప్రభాతవార్త :** అభివృద్ధి ప్రధాత ప్రజల మన్ననలు పొందుతూ నిరంతరం ప్రజాసేవలో ఉండే భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని విమర్శిస్తే ఖబర్దార్ అంటూ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల క్రిష్ణయ్య మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంచి మల్లయ్యలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన హరిజన, గిరిజన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తుండడం చూసి ఓర్వలేక అనిల్‌కుమార్‌రెడ్డి దళితులను రెచ్చగొట్టి విమర్శ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి పట్టించుకోవడం లేదని చేస్తున్న అసత్య ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ప్రతి గ్రామంలో దళితవాడలో 100 శాతం నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన ఘనత పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. సొంత పార్టీలో మద్దతు కరువై నెల నెల జీతాలు ఇస్తూ పనిచేయించుకుంటున్న అనిల్‌కుమార్‌రెడ్డి ప్రజా నాయకుడైన తమ ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి ఆయనకు లేదన్నారు. భువనగిరి నియోజకవర్గంలో దళితులకు ఏ స్థానంలో కూడా అధ్యక్ష, పదువులు ఇవ్వకుండా అణగదొక్కుతూ దురతనాన్ని చూపించుకుంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుర్గాయి హరిప్రసాద్, ప్రోత్సహించకుండా, భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన దళితుడు కోట స్వామిని పదవిని తొలగించి మహిళలను కించపరిచావని, అసలైన దళిత వ్యతిరేకి అనిల్‌కుమార్‌రెడ్డి అని తీవ్రంగా విమర్శించారు. ప్రజల మద్దతు కోల్పోయి అనంతరం గ్రామంలో దళిత మహిళలకు మాయమాటలు చెప్పి అభివృద్ధి కార్యక్రమాల వద్ద ఆందోళన చేయించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ముందు నీ పార్టీలో ఉన్న గ్రూపులను సరిదిద్దుకొని మద్దతు కూడగట్టుకు కానీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యే కార్యక్రమాలకు అడ్డు తగిలిగే సహించేది లేదని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వీ.కిరణ్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోమార్ సుధాకర్‌రెడ్డి, కుషాంగుల రాజు, గంటిపాక జంగయ్య, అందేశంకర్, సుభాష్, కస్తూరి పాండు, సుదర్శన్, సాదునేని ఉపేందర్, పల్లెపాటి రవి, కుమార్, సామల చందు, పూల ప్రవీణ్, నాగారం సూరజ్, శివ, వెంకటేష్, పుట్ట వీరేష్ యాదవ్, జనగాం మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గాధరి కిషోర్ నాయకత్వంతో తుంగతుర్తి సంక్షేమం ఆదర్శప్రాయం



**మోత్కూరు, ప్రభాతవార్త :** మోత్కూరు మండల కేంద్రానికి మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం మున్సిపాలిటీ కార్మికుల సంఘం అధ్యక్షులు బందెల శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా బందెల శ్రీనివాస్ మాట్లాడుతూ .. తుంగతుర్తి నియోజకవర్గాన్ని శాసనసభ్యులు డా.గాధరి కిషోర్‌కుమార్ అభివృద్ధి పథంలో నడిపిస్తూ నాడు ఎడారిగా మారిన ఈ ప్రాంతాన్ని పచ్చని పంట పొలాలతో గోదావరి జిల్లాతో సస్యశ్యామలం చేశారని అన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో గత పాలకులు కార్మికులను గాని కర్షకులను గాని ఏనాడు పట్టించుకున్న పాపాను పోలేదని, ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కుమార్ వచ్చిన తరువాత రైతుల సంక్షేమాన్ని గాని కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో యావత్ కార్మిక రంగానికి తన పరంగా ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు గొప్ప మనసున్న మానవతా మూర్తి అని అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో పనిచేసినటువంటి నిరపేదలైన భవన నిర్మాణ కార్మికులకు ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కుమార్ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను అతి త్వరలో అందిస్తారని అన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎంతో మంది డ్రైవర్ కుటుంబాలకు డ్రైవర్ ప్రమాద భీమా రూ.5లక్షలు అందించి వారి కుటుంబాలను ఆదుకున్నటువంటి ఘన చరిత్ర ఎమ్మెల్యేదని అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేనితనంతో కాంగ్రెస్, బిజేపా నాయకులు ప్రవర్తిస్తున్నారని కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నటువంటి అభివృద్ధి చూడలేక ఓర్వలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్కె అనీవు బలంల మధుకుమార్, కూరెళ్ళ యాదగిరి, కూరెళ్ల ప్రశాంత్, కూరెళ్ళ నరసింహా, మెంట నవీన్, కూరెళ్ల సతీష్, వస్తువుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు తవ్వారు.. పూడ్చడం మరిచారు



**మోతె, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించుటకు ప్రవేశపెట్టిన పథకం మిషన్ భగీరథ, ఈ పథకం కింద మిషన్ భగీరథ పైపులు సరిచేసి ఆ తర్వాత గుంతలను పూడ్చడం మరిచారు. దీంతో దారి వెంట వెళ్లే వాహనదారులు, బాటసారులు సైతం జంకుతూ ప్రయాణం సాగిస్తున్నారు. మండలంలోని మామిళ్లగూడెం నుండి విభలాపురం వెళ్లే రోడ్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టేందుకు సిబ్బంది పూడిక తీసి మరమ్మత్తులు చేపట్టారు. కానీ ఆ తీసిన మట్టిని రోడ్డుపైన ఉంచేశారు. రోడ్డు మూలమలుపు కావడంతో ప్రయాణికులకు ఆ దారి వెంట వెళ్లాలంటే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, అదే కొత్తవారు వస్తే మరి ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**గుంతలను పూడ్చాలి: గుండెపరి వెంకన్న, మామిళ్లగూడెం**

గత 5 నెలల క్రితం మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తుల కోసం గుంతను తవ్వి మట్టిని రోడ్డు మీద పోశారు. రోడ్డు మూలమలుపు కావడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులకు విన్న వించినప్పటికీ ఎటువంటి పలితం లేకుండా పోయింది.

**గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకుంటాం:** మిషన్ భగీరథ ఏఈ జనార్ధన్‌రెడ్డి గుంతను పరిశీలించి గుంతను పూడ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## – సీనియర్ సివిల్ జడ్జీ కే.మురళీమోహన్



**భువనగిరి, ప్రభాతవార్త :** సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులందరూ న్యాయపరమైన సలహాలు, సూచనలు కొరకు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సీనియర్ సివిల్ జడ్జీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.మురళీమోహన్ పిలుపునిచ్చారు. భువనగిరికి చెందిన భవన నిర్మాణ కార్మికురాలు గుణమైన లక్ష్మీలేబర్ కార్డుకొరకు మీ సేవాలో ధరఖాస్తు చేసుకున్నా, వివిధ కారణాల వల్ల లేబర్ కార్డు భవన నిర్మాణ కార్మికురాలు గుణమైన లక్ష్మీకి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ .. సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులందరూ జిల్లా కలెక్టరేట్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించి, తప్పనిసరిగా లేబర్ కార్డ్ పొందాలని ఆయన కోరారు. ఈ లేబర్ కార్డు ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ కొడాలి వెంకటేష్, భవన నిర్మాణ కార్మికులు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్‌సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి



**కేతేపల్లి, జులై 6, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంల బీమారం గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటిసి బొప్పని స్వర్ణలతసురేష్, మండలపార్టీ అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బంటు మహేందర్, స్థానిక సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ.5500 కోట్లతో అభివృద్ధి పనులకు మోడీ శంకుస్థాపన



**తిరుమలగిరి 06 ప్రభాతవార్త :** ఈ నెల 8న వరంగల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూ.5500 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో ముఖ్యంగా రైల్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. దీంతో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. అలాగే జాతీయ రహదారులు కరీంనగర్ నుండి వరంగల్, వరంగల్ నుండి ఖమ్మం, ఖమ్మం నుండి విజయవాడ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే, ఘట్కేసర్ నుండి యాదాద్రి వరకు ఎంఎంటి రైలు పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అలాగే వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో ట్రైబల్ యూనివర్సిటీ ములుగు దగ్గర మొదలుపెడతామని అన్నారు. కేంద్రం నుంచి విడుదల చేసిన అభివృద్ధి పనులు మేము నిరూపిస్తామని మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. ఈ ప్రాంతంలో ఇసుక దోపిడీ తప్ప వేరే ధ్యాసే లేదని అన్నారు. 2014 నుండి ఇప్పటి వరకు 27 లక్షల కోట్ల రూపాయలతో ప్రత్యక్ష, పరోక్షంగా కేంద్రం అందించిందని తెలిపారు. కేంద్రం నుంచి జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, పేరాల పూలమ్మ, మల్లెపాక సాయిబాబా, అయోధ్య, మల్సూరు, వెంకన్న, యాదగిరి, దీనదయాళ్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్థంతి

మిర్యాలగూడ రూరల్, జూలై 6 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్థంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, పాక్స్ చైర్మన్లు వెలిశెట్టి రామకృష్ణ, జేరిపోతుల రాములుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కమిషనర్ రవీంద్రసాగర్, నాయకులు చిట్టిబాబునాయక్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి,ఐల వెంకన్న, బల్లెం అయోధ్య, రవి, వెంకట్‌రెడ్డి, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





**అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్వంలో..**

భారతరత్న, మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్థంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని వైజంక్షన్ కూడలిలో ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి తెలంగాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ అధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలకు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో దైద సత్యం, ఉబ్బపల్లి కాశయ్య, గూడపూరి శ్రీనివాస్, ఊర రామకృష్ణ(అర్‌కె), ఉబ్బపల్లి రాజశేఖర్, మంద శ్రీనివాస్, సురేందర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె

మిర్యాలగూడ రూరల్, జూలై 6 ప్రభాతవార్త



ఏళ్లతరబడి పేరుకపోయిన తమ సమస్యల పరిష్కారానికై ప్రత్యేక చొరవ చూపాలంటూ గ్రామపంచాయతీ కార్మికులు వేడుకుంటున్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సిఐటియూ, ఎఐటియుసి, టిజివికెబియు, ఐఎఫ్‌టియుల సంయుక్త అధ్వర్యంలో న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్య మాట్లాడుతూ అరకొర వేతనాలతో ఉన్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హతు గల వారికి ఉద్యోగన్నతి కల్పించాలని, పిఆర్‌సితో ప్రకటించిన విధంగా కనీస వేతనాన్ని అమలు చేయాలని, ప్రత్యేక గ్రాంట్ ద్వారానే వేతనాలు అందించాలని, జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించాలని, పెండింగ్ వేతనాలతో ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో భానావత్ రూప్లానాయక్, గంజి బిక్షం, ఎన్.కోటయ్య, పి.శ్రీను, బుచ్చయ్య, సరస్వతి, వీరస్వామి, టి.శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, సైదయ్య, లక్ష్మయ్య, సైదమ్మ, వెంకటేశ్వర్లు, వి.సైదులు, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్యే విమర్శించడం సరైంది కాదు: కాంగ్రెస్

మిర్యాలగూడ రూరల్, జూలై 6 ప్రభాతవార్త



వేములపల్లి మండలం మంగాపురం గ్రామంలో రోడ్డు శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఫలాలను మీరు తీసుకోవద్దని మాట్లాడడం సరైంది కాదని పిసిసి మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)లు అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని విలేకర్లతో వారు మాట్లాడుతూ గతంలో వివిధ సభల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం వేయించే రోడ్ల మీద నడవద్దని, మిషన్ భగీరథ నీళ్లు తాగవద్దని, అదే విధంగా బిసిల కులాలను అవమానపరుస్తూ చాకలి మంగలి పనులు చేయవద్దని వారికి నోటికి వచ్చినట్లుగా వయసు మీద పడడంతో మతిముదితప్పి మాట్లాడుతున్నారన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కాంగ్రెస్ పార్టీ కట్టిందని, అటువంటి ప్రాజెక్ట్ కింద బతకడానికి వచ్చిన భాస్కర్‌రావు కాంగ్రెస్‌పార్టీని, నాయకులను విమర్శించడం అయన విజ్ఞతకే వదిలివేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో నిర్మించిన టేల్‌పాండ్ ప్రాజెక్ట్ నుంచే మంచినీరు మిషనన భగీరథ అంటూ అందిస్తున్నారని,ఈ రోజు వేలాది కోట్లతోటి గొప్పగా చెప్పుకునే యాదాద్రిపవర్‌ప్లాంట్‌ను కూడా అనాడు కాంగ్రెస్ పార్టీ హయంలో వచ్చిన సంగతి మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, జిల్లా నాయకులు చిలుకూరి బాలు,ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణతో పాటు పుట్టల శ్రీనివాస్, సిద్దునాయక్, వార్డు ఇంచార్జిలు గోదాల జానకిరాంరెడ్డి, మొబైల్ శ్రీనివాస్, అబ్దుల్లా, ఫర్వేజ్‌ఖాన్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త



జు గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం బీబీనగర్‌లో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డితో కలిసి ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప_ంగా ఉన్న 4 కార్మిక సంఘాలతో జెఎసి ఏర్పాటు చేసుకుని సమ్మె చేయడం జరుగుతుందన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పొట్ట యాదమ్మ, ఈశ్వర్, గాడి శ్రీనివాస్, టంటం వెంకటేశం, పాశం బాలయ్య, మంద యాదగిరి, శిల్వేరు రమేష్, గుర్రం మార్కండేయ, బండి మల్లేశం తదితరులున్నారు.




# జగ్జీవన్‌రావు వర్థంతి వేడుకలు

బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని డా॥ బాబు జగ్జీవన్‌రావు 37వ వర్థంతి వేడుకలను గురువారం ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఆర్యవైవ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఎండి.అక్బర్, బింగి శ్రీనివాస్, జక్కి నాగేష్, మొలుగురం పాండు, పొట్ట పాండు, దస్తగిరి, సుమన్‌రెడ్డి, రఘు, జంగయ్య, వెంకటేశం, ప్రభాకర్, నర్సింహా, స్వామి తదితరులున్నారు.

# ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 6 ప్రభాతవార్త



నారాయణపురంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ మాన్యా నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ షాపుల్లో ఉన్న యూరియా, ఇతర ఎరువుల విక్రయాలను, ఈ పాస్ మిషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఉమారాణి, ఎఎస్ఓ వెంకటేష్ తదితరులున్నారు.

# ఆర్డిఓకు ఎంపిపిపై అవిశ్వాస తీర్మాణ నోటీసు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 6 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డిపై మండలానికి చెందిన పలువురు ఎంపిటిసిలు చౌటుప్పల్ ఆర్డిఓకు అవిశ్వాస తీర్మాణం ప్రవేశ్పెట్టలని విన్నవించారు. అవిశ్వాస తీర్మాణంపై విన్నవించిన వారిలో బిఆర్ఎస్‌కు చెందిన 9 మంది ఎంపిటిసిలు ఉండటం విశేషం.

# ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**ఆలేరు, జూలై 6, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ కోరారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న బోజన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సమస్యలు ఎస్ఎఫ్ఐ దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. విద్యార్థులలో అధిక శాతం మంది నాసికమైన భోజనం పెడుతున్నారని ఏమాత్రం రుచి ఉండకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు తాము ఇంటి నుండి టిపిన్ బాక్స్ తెచ్చుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ఆర్బాటంగా చెప్పుకుంటున్న మధ్యాహ్న బోజన పథకం నాసిరకంగా పెట్టడం వల్ల ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అది నిరుపయోగంగా మారిపోయిందని ఆయన అన్నారు. ఎస్ఎఫ్ఐ కమిటీ బృందం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అన్నము ముద్దలుగా మారిపోవడం వల్ల ఏమాత్రం రుచిలేని కూరగాయల వలన మేము తినలేక పోతున్నామని విద్యార్థులు వాపోయారు. అదేవిధంగా పాఠశాలలో మౌలిక వసతులు కల్పన చాలా నిర్లక్ష్యం చేస్తుందని విద్యార్థుల సంఖ్యకు తగిన



విధంగా మూత్రశాలలు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. స్కూల్లో తమ దృష్టికి వచ్చే సమస్యలపై డీఈఓ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులందరికీ సమీకరించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్ష ఉపాధ్యక్షులు కందుల నాగరాజు, కంతి విక్రమం సభ్యులు కాముని ప్రణయ్, ప్రదీప్, శ్రీకాంత్, రాజేస్, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి: హరిశంకర్‌గౌడ్

**ఆలేరు, జూలై 6, ప్రభాతవార్త**

: ఈ నెల 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్న సందర్భంగా అనంతరం జరిగే సబను విజయవంతం చేయాలని, పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో వైయస్సార్ గార్డెన్‌లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం నుండి బూత్ అద్యక్షులు శక్తి కేంద్రాల ఇంచార్జిలు, మండల అద్యక్షులు కార్యదర్శులు బారీ జన సమీకరణతో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ జిల్లా కార్యదర్శి పిసరి తిరుమల్‌రెడ్డి, జిల్లా



కోశాదికారి కాదూరి అచ్చయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, ఆలేరు పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్, బొమ్మలరామరం మండల అద్యక్షులు జెగ్గర్ల ఆనంద్‌గౌడ్, గుండాల మండల అద్యక్షులు మరాఠి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి: బోడభాగ్య

**ఆలేరు, జూలై 6, ప్రభాతవార్త:**

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి నీరవదిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోడభాగ్య అన్నారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు జరిగే నిరావదిక సమ్మెకు మద్దుతు తెలిపి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పిఆర్సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూపాయలు 19000 వేతనంగా చెల్లించాలని వారు అన్నారు. ఆ లోపు జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయితీలో సిబ్బందికి కేటగిరిల వారీగా వేతనాలు 15,600 19,500 నిర్ణయించాలని ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం పదిలక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



సిఐటీయు జిల్లా నాయకులు మోరిగాడి రమేస్, జిల్లా నాయకులు బోడహనుమంతు, యాదపాక రమేస్‌బాబురెడ్డి, జాంగిర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు అరెకరంలో ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలి

## సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి

**మోతె, జూలై 6, ప్రభాతవార్త:**

ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య అన్నారు. గురువారం వారు స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో బాగంగా మోతె మండల కేంద్రంతో పాటు అన్నారిగూడెం, కూడలి, ఉర్లుగొండ, సిరికొండ, రావిపహాడ్, రావికుంట తండా, రాంపురం తండా, రాముని తండా తదితర గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుత రోజుల్లో పంట పండించాలంటే పెట్టుబడులు విపరీతంగా పెరిగాయని అది కూడా రసాయనాలతో కూడినటువంటి వ్యవసాయం చేస్తున్న కాబటి విపరీతమైన పెట్టుబడులు పెరిగాయి అన్నారు. దీంతో అనేక మంది గ్రామీణ ప్రజలు మనం తింటున్నటువంటి ఆహారం పూర్తిగా పురుగుమందుల ఆహారం తీసుకుంటున్నామని దీంతో రోగాల బారిన పడుతున్నామన్నారు. ఇప్పటికే చాప కింద నీరులా క్యాన్సర్ వ్యాది వ్యాపిస్తుందని, షుగర్ బీపీ కిడ్నీ ఫెయిల్యూర్, వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు, ఇంకా అనేక



జబ్బులు వ్యాపిస్తున్నాయన్నారు. కాబట్టి బావితరాల వాళ్ల ఆరోగ్యంగా ఉండాలంటే ఈ సీజన్ నుంచే ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాగంగా ప్రకృతి వ్యవసాయం సాగులో భాగంగా భూసారాన్ని పెంచేందుకు, చీడపీడల నివారణ కోసం మనకు అందుబాటులో ఉన్న సహజ వనురులను ఉపయోగించి కషాయాలు, ద్రావణాలు చేసుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# ఎంపి ఏజాజ్‌కు సన్మానం

**ఆలేరు, జూలై 6, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఎంపి ఏజాజ్ రెండవసారి నూతన పట్టణ అద్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పట్టణ మైనార్టి అద్యక్షులు షేక్ మజర్ ఆధ్వర్యంలో స్తానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏజాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు కృషి చేస్తానని రాహుల్ గాంధీ నాయకత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు వివరిస్తానని చెప్పారు. నా ఎన్నికకు సహకరించిన వారి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**మోతె, జూలై 6, ప్రభాతవార్త:**



గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం మోతె ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మిక సంఘం మండల అద్యక్షులు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు 19500 వెంటనే అమలు చేయాలని అదేవిధంగా కేటగిరి వైజ్‌గా జీతాలు ఇవ్వాలని కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదభీమా 50 లక్షలు ఇవ్వాలని అందరికి గుర్తింపు కార్డ్స్ అందజేయాలన్నారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు ఆపాలని ఆదివారం, పండగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పరుశరాములు, దోసపాటి సైదులు, గురిజాల స్కైలాబ్, గురిజాల గురవయ్య, జలగం తిరుపయ్య, కిషోర్, ఉపేందర్, గోపి, లక్ష్మీనారాయణ, వెంకన్న, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండలాధ్యక్షురాలు మాకొద్దు

**తుర్కపల్లి, ప్రభాతవార్త ::**

నూతన కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాకొద్దని మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డిలు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. మండలంలోని అన్ని గ్రామాల గ్రాశాఖ అధ్యక్షుల అభిప్రాయాలను సేకరించి మండల అధ్యక్షున్ని ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధిష్టానం బోరెడ్డి జ్యోతి ఎన్నికను మేము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికను రద్దు చేయాలని, లేని పక్షంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు అందరూ ముకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని అన్నారు. అదేవిధంగా గాంధీభవన్ ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. తుర్కపల్లి మండలంలో చాలా ఎస్టీ జనాభా కలదని, ఎస్టీ అధ్యక్షుడిని తొలగించడం వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, ధనావాత్ మోహన్‌బాబునాయక్, ధిరవత్ ప్రతిభ



రాజేష్‌నాయక్, సర్పంచ్ బానోత్ బిచ్చునాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, మాజీ తుర్కపల్లి సర్పంచ్ సోమల్ల వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అసద్‌బెగ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సొన్నయిల రఘు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దొనేకన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెబాట పట్టిన గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేపీసీ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేపీసీ కమిటీ పిలుపు మేరకు ఆత్మకూరు(ఎం) మండల పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కూరెళ్ళ కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు నోముల మల్లయ్యలు మాట్లాడుతూ .. గ్రామాలలోఎన్నో ఏళ్ళుగా చాలీచాలని జీతాలతో జీవన పోరాటం చేస్తూ పారిశుద్ధ్యం పని చేస్తూంటే రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో పని ఒత్తిడి పెంచడం జరిగిందని, తక్షణమే ఆ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీకి సంబంధం లేకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే బ్యాంకు ఖాతాలలో జీతాలు చెల్లించాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలని, అర్హతను బట్టి పదోన్నతి కల్పించాలని, జీవిత భీమా రూ.2లక్షల నుండి రూ.5లక్షలు వరకు పెంచాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలని, బకాయి వేతనాలను తక్షణమే



చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెండెం సత్యపాల్, ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, సభ్యులు పంది స్వామి, సుదగాని రమేష్, బోడ రామనర్సయ్య, మోత్కూరు పద్మ, సంగపాక చంద్రమ్మ, తాళ్ళపల్లి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సర్వేలో భాగంగా ఆత్మకూరు(ఎం) ఉన్నత పాఠశాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బుర్ర అనిల్‌కుమార్ మాట్లాడుతూ .. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మన ఊరు మన బస్తీ మన బడి పనులు నత్తనడకన నడుస్తున్నాయని, పాఠశాలలో ఉన్నటువంటిమౌళిక సదుపాయాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏదైతే మీరు పేరుకి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్తున్నారో తక్షణమే జిల్ల అదికార యంత్రాంగం మొత్తం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి మిగతా పనులను కూడా అతి త్వరలో పూర్తి చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పవన్‌సాయి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె బాట పట్టిన గ్రామపంచాయతీ కార్మికులు

**వలిగొండ, ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి ఎన్నో రోజుల నుండి ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు దిగడం జరిగింది. గురువారం వలిగొండ మండలంలో అన్ని గ్రామపంచాయతీలలో పనిచేయుచున్న కార్మికులు సమ్మెకు దిగి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా శిభిరం ఏర్పాటు చేసి దీక్షకు దిగారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ .. వేతనాలు అందక అవస్థలు పడుతూ చాలీచాలని వేతనంతో పూటగడవని పరిస్థితులలో వెట్టిచాకిరి చేస్తున్న ప్రజల ఆరోగ్యానికి తెల్లవారుజామున లేచి పనులకు వెళ్ళి పనులు చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమ్మెకు దిగే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తుర్కపల్లి సురేందర్, కార్మికులు వడ్డెమాను వెంకటేశం, పైళ్ళ గణపతిరెడ్డి, ఊరారం మధు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమత్స్యగిరి ఆలయంలో టెండర్‌కు బహిరంగ వేలం

**వలిగొండ, ప్రభాతవార్త :**



శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో టెండర్‌కు బహిరంగ వేలం గురువారం నిర్వహించారు. అందులో కొబ్బరి చిప్పలు సేకరించుకొనుటకు మత్స్యగిరి గుట్టకు చెందిన మహేష్ రూ.4,55,555లకు, కూల్‌డ్రింక్ అండ్ హోటల్ నిర్వహణకు వెంకటాపురంకు చెందిన మంటిపల్లి పూలమ్మ రూ.2,50వేలకు, సీసీ కెమెరాల నిర్వహణకు మోత్కూరుకు చెందిన నాగుల నరేష్ టెండర్ దక్కించుకున్నారు. వాయిదా పడ్డ టెండర్‌లు బొమ్మలు, క్యాసెట్లు, మణిహారం అమ్ముకొనుటకు, వాహన పూజా సామాగ్రి అమ్ముకొనుటకు, కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, వాహనముల టోల్‌గేట్ వసూలు చేసుకొనుటకు, ఫోటో స్టూడియో నిర్వహించుకొనుటకు టెండర్ దారులు ఎవ్వరూ పాల్గొనందున తలనీలాలు సమకూర్చు కొనుటకు టెండర్‌కు సరైన పాట రానందున వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు నిఖిల్, టెండర్‌దారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా జ్యోతి అయోధ్యరెడ్డి నియామకం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా బోరెడ్డి జ్యోతి అయోధ్యరెడ్డిని టీపీసీసీ అధ్యక్షులు నియమించారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ మండల అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు గడ్డమీది యాదగిరి, కోట సురేష్, భూక్యా రమేష్‌నాయక్, బండారి శ్రీనివాస్, దగడ్ రమేష్ పాల్గొన్నారు.

## గీతా కార్మికుడిని పరామర్శించిన మల్లారెడ్డి


**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఆత్మకూరు(ఎం) మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కోల విష్ణు బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. హైద్రాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న విష్ణుని బిజేపీ మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్, బిజేవైఎం మండల ఉపాధ్యక్షులు లోడి మణికంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

**భువనగిరి, ప్రభాతవార్త :**



జనసంఘ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్‌ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని పట్టణ బిజేపీ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నరసింహారావు, నాయకులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, జనగాం నరసింహాచారి, రత్నపురం బలరాం, కృష్ణచారి, మహబూబ్, నాగేష్, నువ్వుల నరసింహా, పంచద్దుల బలరాం, ఉడత భాస్కర్, మనీ, ఏదుగాని సంతోష్, కురం పరమేష్, కాన్పూర్తి నవీన్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ సీనియర్ నాయకులు బీసు సోములుకు ఘననివాళి

మోత్కూరు, ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సీనియర్ నాయకులు బీసు సోములు 6వ వర్ధంతిని మోత్కూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా పార్టీ కార్యదర్శి గోదా శ్రీరాములు సోములు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన స్థూపం వద్ద ఎర్రజెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో శ్రీరాములు మాట్లాడుతూ .. క్రమశిక్షణతో పార్టీ నిర్ణయాలను అమలు పరిచారని, అనేక పదవులను అలంకరించారని, ప్రజాసంఘాలు నిర్మాణయుతంగా నడిపించడంలో కీలక పాత్ర పోషించాడని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని నేటి యువతరం ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీని విస్తరింపజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు పాసికంటి లక్ష్మీనర్సయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పైల యాదిరెడ్డి, జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు బుసిపాక నరసింహ, జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు ఎల్లంకి మహేష్, పట్టణ కార్యదర్శి పుల్కారం మల్లేష్, సహాయ కార్యదర్శి గొలుసులు యాదగిరి, కొల్లూరి మల్లయ్య, తొంట తిరుపతి, మొగల రాజశేఖర్‌రెడ్డి, తాడూరు లక్ష్మీ నర్సయ్య, జంగ నరసయ్య, పోచం కన్నయ్య, కడమంచి వీరస్వామి, దొండ రాములు, దొండ ఎల్లయ్య, అన్నపు క్రిష్ణయ్య, ఎండీ పాషా, బోడ సోమనరసయ్య, చిప్పలపల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎరగాని అచ్చమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

ఆత్మకూర్ఎస్, జూలై 6, ప్రభాతవార్త:



ఎరగాని అచ్చమ్మ సమాజానికి చేసిన సేవలు మరువలేని వని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో జరిగిన ఎరగని అచ్చమ్మ సంతాప సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో జరిగిన అనేక భూమి కూలీ, పోరాటాలలో ఎరగాని అచ్చమ్మ చురుకుగా పాల్గొన్నారని అన్నారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జరిగిన అనేక ఉద్యమాలలో కూలీలను ఏకం చేసి కూలీ రేట్ల హక్కుల కోసం పనిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గురి గోవింద్, జిల్లపల్లి నరసింహరావు, పులుసు సత్యం, వేల్పుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గ్రామ సిపీఎం నాయకులు ఎండి జహీరుద్దీన్, బండారు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు బిజేపీ సంఘీభావం

గుండాల, ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు బిజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సమ్మెకు సంఘీభావం తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప మాట్లాడుతూ .. కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించడం మానుకొని, రెగ్యులర్ రైజ్ చేసి, కనీసం వేతనం రూ.19,500 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి నర్సింహా, సీనియర్ నాయకులు బాలయ్యగౌడ్, బాలకృష్ణ, సోమయ్య, బూత్ అధ్యక్షులు యాకన్న, శ్రీను, రామకృష్ణ, ఎల్లయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండలంలో నేడు (శుక్రవారం) తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డా.గాధరికిషోర్‌కుమార్ పర్యటించనున్నట్లు మోత్కూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు కస్తూర్బా గాంధీ స్కూల్‌లో నూతనంగా నిర్వహించిన అదనపు గదుల ప్రారంభోత్సవంలో పాల్గొంటారని, అదేవిధంగా 3 గంటలకు శ్రీలక్ష్మీవెంచర్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. కావున మండల, మున్సిపాలిటీలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వలిగొండ పట్టణ ప్రజలకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తా

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ పట్టణ ప్రజలకు ముఖ్యమైన మౌళిక వసతులు అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తానని అన్నారు. గురువారం వలిగొండ పట్టణంలోని మైసమ్మ కాలనీ, సాయినగర్ ఎస్‌బీఐ గల్లీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పట్టణంలో మట్టి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేని గల్లీ లేకుండా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, ఎంపీటీసీ పలుసం రమేష్, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, పబ్బు వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి ఆయిటిపాముల రవీంద్ర, ఎక్కలదేవి, ప్రమీల, రేసు కొమురయ్య, ఈతాప నర్సింహా, ఉలిపే పాండు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పడాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ చౌరస్తా నుండి జేఎం ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి డొంకన రాజుగౌడ్, నాయకులు పడాల శ్రీనివాస్ అడ్వకేట్, ఆకుల రమేష్, ఆకుల సైదులు, గోనె కృష్ణ, తూటి లక్ష్మయ్య, కోట విజయ్, సోమ్మెల్ల కర్ణకర్, జక్కుల వెంకటేష్‌యాదవ్, ర్యకల రమేష్, వంగరి నారాయణ, ఎడుముల్ల ఆంజనేయులు, కనుగంటి భాస్కర్, మదోత్ శ్రీనివాస్, భాస్కర్‌నాయక్, యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై పాడిగేదె మృతి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మండలం పెడకందకుర్ గ్రామానికి చెందిన జమ్మ పర్వతాలు (రైతు)కు చెందిన పాడిగేదె గురువారం సాయంత్రం విద్యుత్ షాక్‌కు గురై మరణించింది. సుమారు రూ.1లక్ష విలువ చేసే పాడిగేదె మరణించడంతో రైతు కన్నీమున్నీరుగా విలపించారు. తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా పడాల జన్మదిన వేడుకలు

గుండాల, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బిజేపీ కార్యాలయంలో మండల అద్యక్షులు మరాఠీ బీరప్ప ఆధ్వర్యంలో ఆలేరుమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ముత్యం సోమయ్య, కార్యదర్శి నర్సింహా, మండల సీనియర్ నాయకులు బాలయ్య, బాలకృష్ణ, బూత్ అధ్యక్షులు శ్రీను, యాకన్న, నర్సింహా, రామకృష్ణ, ఎల్లయ్య, పాపయ్య, వెంకన్న, మల్లేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మోత్కూరు, ప్రభాతవార్త :



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ కోరారు. గురువారం మోత్కూరులో ఆయన 37వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. పేద వర్గాల కోసం నిరంతరం శ్రమించిన గొప్పయోధుడు జగ్జీవన్‌రామ్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య, ఈ.రాజు, టీ.నర్సింహా, చంద్రయ్య, భూపాల్, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి న్యాయం చేయాలి

మేళ్ళచెరువు జూలై 6 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం మండలస్థాయి గ్రామ పంచాయితీల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా కమిటి ప్రతినిధి, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులుమాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి సిబ్బందికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీలలో పని చేస్తున్నసిబ్బందిని, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, అర్హత ఉన్నవారినికార్యదర్శులుగా, సహాయ కార్యదర్శులుగా నియామకం చేయాలని, గ్రామపంచాయితీలలో పని చేస్తున్న ప్రతి ఒ క్కరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయితీలలో 1988నుండి పని చేస్తున్న ఉద్యోగులను, పారిశుద్ధ్య కార్మికులను నేటివరకు రెగ్యులర్ చేయకపోవడం చాలా అనా య్యయమని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే యుద్ధప్రాతిపదికపై వెంటనే రెగ్యులర్ చేయాలని, గ్రామపంచాయితీలలో వివిధ స్థాయిల్లో పని చేసే వారందరికీ న్యాయం చేయాలని కోరుతూ మండల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ



సమ్మె శిబిరంలో అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, సాదా వెంకన్న, కీతావరపు సైదులు, భూక్య సైదా, మోషయ్య, వీరయ్య, కాశీనాథం, కోటయ్య, చలముల వెంకటేశ్వర్లు, భూలక్ష్మి, దేవకర్ణ, వనిత, రాణి, జ్యోతి, మరియమ్మ, నాగిరెడ్డితోపాటు అన్ని గ్రామపంచాయితీల సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఇండ్లు, ఇండ్లస్థలాల కోసం మరో పోరాటం

**- సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**- సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి**

నల్లగొండటౌన్ జూలై 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మరోవైపు కార్మిక కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ నాయకులు ఉద్యమిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒకవైపు ఇండ్ల స్థలాల సమస్య, మరోవైపు కార్మికుల కనీస వేతనాల సమస్య ముందుకు వస్తుందని ఈ రెండు నిరుపేదలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంవహిస్తున్నాయని ఫలితంగా రాష్ట్రంలో ఉద్యమరూపం ముందుకు తీసుకు వస్తున్నారన్నారు. సిపిఎం నల్గొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన శిక్షణ తరగతులకు హాజరైఅనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 30లక్షల మంది ఇల్లు, వాకిలి లేని పేదవాళ్లు ఉన్నట్లు తేలిందని పేర్కొన్నారు. డబుల్‌బెడ్‌రూంలకు 13 లక్షల మంది దరఖాస్తులు చేస్తే 3లక్షల ఇండ్లు కట్టి 33వేలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఖాళీగా ఉన్న స్థలాలను రియల్ ఎస్టేట్ గద్దలు ఆ క్రమించుకుంటున్న నేపథ్యంలో ప్రజలలో ఆందోళన మొదలైందన్నారు. కేంద్రం కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజనపథకం మీద 2022 డిసెంబర్ 31నాటికి అందరికీ ఇండ్లు కట్టిస్తామని ఎవరికీఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో 26 జిల్లాలకు ఉద్యమం విస్తరించిందని, 19 జిల్లాల్లో 64 కేంద్రాలలో లక్షకుటుంబాలకుపైగా గుడిసెలు వేసుకున్నారని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాలలో పోలీసులు దాడులు చేస్తున్నారని, జెసిబిలు, బుల్డోజర్లు పెట్టి గుడిసెలను ధ్వంసం చేస్తూ తగలబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఉద్యమాలు తీవ్రతరం అవుతాయని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఉన్నప్పటి నుండి కనీస వేతనాలు సవరించలేదన్నారు. పెరుగుతున్న ధరలు, అవసరాలను దృష్టిలో పెట్టుకొని వేతనాలు పెంచాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్క రంగంలోకూడా కనీస వేతనాలను సవరించలేదని ఆరోపించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు మూడోసారి అధికారంలోకి రావడానికి తహతహ



లాడుతున్నాయని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించలేదని, ధరలు తగ్గించకపోగా విపరీతంగా పెంచారని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోగా వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని ఆరోపించారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను రూపొందించారని, మహిళా బిల్లును తెస్తామని చెప్పినా నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజలమధ్య ఐక్యత లేకుండా మత విద్వేషాలను పెంచి మభ్యపెట్టి మళ్లీ అధికారంలోకి రావాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మోడీ కార్పోరేట్ల తొత్తు మాత్రమే ప్రజల మనిషికాదన్నారు. రాబోయే కాలంలో బిజెపికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీ పోరాటాలను పునర్ నిర్మించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములను సగం మందికి ఇచ్చారని గిరిజనేతరులకు పోడు భూములు ఇవ్వలేదని, అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. గడిచిన పదేళ్లలో పూర్తి చేయని పనులు పూర్తి చేస్తే మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సిద్ధమవుతారన్నారు. లేనిపక్షంలో తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. సమస్యల పరిష్కారంకోసం సిపిఎం ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ప్రజలను సమీకరించి ప్రభుత్వాలు అధికారులపై ఒత్తిడి తెచ్చే విధంగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబీ ్రకార్ మల్లేష్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, సయ్యద్‌హసం, చిన్నపాక లక్ష్మీనారాయణ, ఎండి.సలీం తదితరులు పాల్గొన్నారు.




## నేటి కలెక్టరేట్ ధర్నాలు జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ జూలై 6 ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న సూర్యపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందునిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి కోరారు. నేరేడుచర్లలో నిసిఐటియుభవన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్‌బోర్డులోని పెండింగ్ క్లైమ్‌లను త్వరిత గతిన పరిష్కరించాలని, అవినీతికి పాల్పడుతున్న అధికారులను తొలగించాలన్నారు. భవన నిర్మాణ కార్మి కుల సంక్షేమం కోసం కేటాయించబడ్డ రూ.1800 కోట్లను కార్మికుల కోసమే ఖర్చు చేయాలన్నారు. ముఖ్యమంత్రికెసిఆర్ ఇచ్చిన హామీల మేరకు ప్రతి కార్మికునికి ఒక మోటార్ సైకిల్ ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు మౌలిక వసతులతో కూడిన అడ్డాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఇల్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రేషన్‌కార్డు లేనివారికి రేషన్‌కార్డు ఇవ్వాలన్నారు.

## ఇంటిస్థలాలకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలి

మేళ్ళచెరువు జూలై 6 ప్రభాతవార్త



స్థానిక ఇందిరమ్మ కాలనీలో గురువారం జరిగిన సిపిఎం గ్రామశాఖ సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వం కేటాయించిన 540 కుటుంబాలకు వెంటనే పట్టా సర్టిఫికెట్లుఇవ్వాలని, కాలనీలో గల ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మండల అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ కాలనీలో గల సమస్యల గురించి, అసౌకర్యాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో అచ్యుతరావు, శ్రీమన్నారాయణ, వెంకటేశ్వర్లు, స్వామి, శ్రీను, ప్రకాశ్, నర్సింహారావుతోపాటు కాలనీలో గల కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ను తప్పించడం బిసిలను అవమానించడమే

**- కళ్లకు గంతలు కట్టుకొని నిరసన**

నల్లగొండటౌన్ జూలై 6 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా బండి సంజయ్‌ని తప్పించడం యావత్ బిసిలను అవమానించడమేనని అందుకు నిరసనగా బిసి యువజన సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల దీపేందర్ దుయ్యబట్టారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కట్టెకోల దీపేందర్ మాట్లాడుతూ బండి సంజయ్‌ను అధ్యక్ష పదవినుండి తప్పించడాన్ని తీవ్రంగా ఖండించారు. అగ్రకుల నేతలు చేయలేనివి బిసి బిడ్డ అయిన బండి సంజయ్ అధ్యక్ష పదవి తీసుకున్న అనతికాలంలోనే చేసి చూపించారన్నారు. తన సర్వశక్తులు ఒడ్డి పట్టణాలకే పరిమితమైన భారతీయ జనతాపార్టీని గ్రామస్థాయికి తీసుకెళ్లిన ఘనత బండి సంజయ్‌దే అన్నారు. బడుగు, బలహీనవర్గానికి చెందిన నాయకుడు బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యతల నుండి తప్పించడం అవమానకరంగా అంటే దేశవ్యాప్తంగా ఉన్న బిసిలను అవమానించడమేనన్నారు. తనసర్వ శక్తులు ఒడ్డి పార్టీని రాష్ట్రవ్యాప్తంగా ఆదరణకు తీసుకువచ్చిన బండి సంజయ్‌ను ఎన్నికలకు రెండు మూడు నెలల ముందు ఒక సామాజికవర్గం మెప్పు కోసం తొలగించి అగ్ర కులానికి చెందిన నాయకుడిని అధ్యక్ష పదవిలోకూర్చుండబెట్టడం అంటే బిజెపికి బిసిలపై ఉన్న చిత్తశుద్ధి, కపట ప్రేమ ఎంతో అర్థమవుతుందన్నారు. దేశవ్యాప్తం



గా ఉన్న యావత్ బిసి సమాజం తన ఓటుద్వారా బుద్ధి చెప్పి బంగాళాఖాతంలో కలుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, యలిజాల రమేష్, మారోజు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలి

## - ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు

*మునుగోడు జూలై 6 ప్రభాతవార్త*

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజుల పేరుతో వేలాది రూపాయలు దండుకుంటునా న్నరని అట్టి పాఠశాలలపై చర య్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బసా ్టండ్ సెంటర్‌లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్య ంలో అధిక ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ విద్యారంగానికి బడ్జె ్టట్‌లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల స్కూల్ బస్సు లలో అధికంగా విద్యార్థులను తరలిస్తున్న బస్సు లను ఆపిపరిశీలించారు. ప్రైవేట్ పాఠశాలల బస్సు లలో 30 సీట్ల కెపాసిటికి బదులు 65మంది విద్యార్థులను తరలించడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల భద్రతపై పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. జిల్లా రవాణా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, సీట్ల కెపాసిటి ప్రకారం బస్సు లు నడపాలని లేని ఎడల ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన చేపడతామని అన్నారు. పాఠశాలల్లో ఫీజుల నిర్ణయ పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్హతలు లేని




ఉపాధ్యాయులతో పాఠాలు బోధిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆగడాలను అరికట్టాలని జిల్లా విద్యాశాఖాదికారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, బిసి హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఈదులకంటి కైలాస్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బండారు శంకర్, సతీష్, బొలుగూరి వంశీ, గోపగాని ఉదయ్, ఆంజనేయులు, గొసుకోండ మల్లేష్, కట్కూరి లింగస్వామి, పగిళ్ల రమేష్, సిరగోని శంకర్, నరేందర్, మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ వర్కర్లను రెగ్యులర్ చేయాలి

## - రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి

*మునుగోడు జూలై 6 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ వర్కర్లను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఎనో న్న సంవత్స రాలుగా గ్రామ పంచాయితీ వెట్టిచాకిరి చేస్తున్న రెగ్యులర్ చేయకపోవడం దారుణమన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సిపిఎస్ విధానం రద్దు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి తన మద్దతు ప్రకటించారు. ఈ సమ్మెతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, డిసిసి అధికార ప్రతినిధి చల్లమల్ల అమరేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాల్వాయి




చెన్నారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు సురిగి నర్సిం హగౌడ్, పట్టణ అధ్యక్షులు వై. దినేష్,ఎం. నర్సిం హ, భిక్షపతి, యాదయ్య, కందుల సూర్యప్రకాశ్, పగిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో నూరు శాతం మొక్కలు నాటాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రగతి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి మున్సి పల్ కమీషనర్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సి పాలిటీల్లో పారిశుద్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో మున్సి పల్ కమీషనర్‌లను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి శుభ్రతకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్య నిర్వహణలో భాగంగా వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు అరికట్టుటకు పరిసరాల పరిశుభ్రత, చెత్త సేకరణ సజావుగా జరగాలన్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా 10 లక్షల మొక్కలు ఈ నెల చివరి కల్లా నూరు శాతం నాటాలన్నారు. మున్సి పాలిటీల వారీగా తమకు కేటాయించిన టార్గెట్‌లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చే యాలన్నారు. ప్రతి ఇంటికి తాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సి పాలిటీల్లో సిబ్బంది సమ యపాలన పాటించడం లేదని, అటువంటి వారి సమాచారం కమీషనర్లు ఇప్పటి నుండి తెలియజ ేయాలని ఆదేశించారు. విధుల పట్ల



అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చట్టపం ్మైన చర్యలు తీసుకు ంటామన్నారు. ఈ సమావేశంలో మున్సి పల్ కమీష ్నర్లు రామా నుజులరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, దండు శ్రీను, మెప్మా పిడి రమేష్‌నాయక్, మున్సి పల్ జీకే డి. ప్రసాద్, అన్ని సెక్షన్‌ల అధికారులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరు గుర్తించాలి

*సూర్యాపేట, జూలై 6, ప్రభాతవార్త:*

మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరు గుర్తించి ఆదుకోవాలని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు జిల్లా కేంద్రంలోని శ్రేష్ట హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ స్రవంతి మీసాలా అన్నారు. గురువారం జిల్లా కేంద్రం ఐదవ వార్డు దురాజ్‌పల్లి లోని ఆలేటి ఆటం ఆశ్రయంలో మానసిక వికలాంగులకు శ్రేష్ట హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. గత కొంతకాలంగా మానసిక వికలాంగులు నివాసం ఉంటున్న విషయం తెలుసుకుని వారి ఆరోగ్యం కోసం 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో అవసరం ఉన్న వారికి నెల రోజులకు సరిపడా



మందులను ఉచితంగా పంపినీ చేశారు. అనంతరం మానసిక వికలాంగుల అందరికి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ట హాస్పటల్ సిబ్బంది, ఆలేటి ఆటం నిర్వాహకురాలు వనజ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ మృతి పట్ల నాయకుల సంతాపం

*పెన్‌పహాడ్, జూలై 6 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన నెమ్మాది దుర్గమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు ఆమె పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో అన్నారం బ్రిడ్జి సర్పంచ్ మీసాల రమణ దేవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు హుస్సేన్, లెనిన్, స్టాలిన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొండమీది పెద్దులు మృతి కుటుంబానికి తీరని లోటు

*పెన్‌పహాడ్, జూలై 6 ప్రభాతవార్త*



కొండమీది పెద్దులు మృతి వారి కుటుంబానికి తీరని లోటని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు మామిడి అంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన కొండమీది పెద్దులు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి పూలమాలలు వేసి గురువారం నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు వీరబోయిన రవియాదవ్, పందుల నాగరాజు, యూత్ అధ్యక్షులు వెంకటేష్, మహేష్, నరేష్, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

*పెన్‌పహాడ్, జూలై 6 ప్రభాతవార్త*



క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని చీదెళ్ల పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి అన్నారు. జిజెఆర్ 2023 క్రీడల్లో భాగంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని తంగెళ్లగూడెం గ్రామంలో కబడ్డి, క్యారమ్స్, గాజులమల్కాపురంలో షార్ట్‌పుట్, చీదెళ్లలో కబడ్డి, చిన్నగారకుంటలో కుర్చీల ఆటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాదె ఈశ్వరమ్మ ధర్మయ్య, బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి, పరెడ్డి సీతారాంరెడ్డి, శాలిబాయ్, ఉపసర్పంచ్‌లు దేశగాని శ్రీనివాస్‌గౌడ్, బిజిగ గోపి, గుర్రం అమృతరెడ్డి, వెన్న గోపిరెడ్డి, వట్టికూటి నాగయ్య, జాల సైదులు, కీర్తి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## దాతల చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

*పెన్‌పహాడ్, జూలై 6 ప్రభాతవార్త*



విద్యార్థులు దాతలు అందించే చేయూతను సద్వినియోగం చేసుకోవాలని గణిత ఉపాధ్యాయులు మన్నె వెంకన్న కోరారు. గురువారం మండల పరిధిలోని లింగాల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కొరకు రూ. 3 వేల విలువ గల గ్రీన్ బోర్డును బహుకరించి మాట్లాడారు. ఈ సంవత్స రం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మె

*పెన్‌పహాడ్, జూలై 6 ప్రభాతవార్త*



తమ డిమాండ్ల సాధనకు గురువారం నుండి గ్రామపంచాయితీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర ్భంగా జిల్లా గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అర్హత కలిగిన వారిని పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, నరసయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సిఎంఆర్ సకాలంలో పూర్తి చేయాలి: కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

**పౌర సరఫరాల శాఖ ఎస్.సి.ఐ., మిల్లర్‌లతో సమీక్షా సమావేశం**



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పెండింగ్ సకాలంలో పూర్తి చేయాలని రైస్ మిల్లర్‌లను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఉదయాదిత్య భవన్‌లో కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరి ప్రక్రియపై మిల్లర్లు, ఎఫ్‌సిఐ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సిఎంఆర్ పెండింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. 2022 23 యాసంగి, వానాకాలం సీజన్ కింద 11లక్షల 12వేల 75 మెట్రిక్ టన్నుల వడ్లను జిల్లాలోని 143 రైస్ మిల్లులకు ఇచ్చామన్నారు. 5లక్షల 65వేల 973 మెట్రిక్ టన్నుల లేవీ బియ్యం మిల్లర్ల నుండి ఎఫ్‌సిఐకి రావాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు ఒకలక్ష 86వేల 35 మెట్రిక్ టన్నుల లేవీ బియ్యం వచ్చిందన్నారు. ఇందుకోసం అన్ని మిల్లుల యాజమాన్యాలు చొరవ తీసుకొని వేగవంతం చేయాలని ఆయన కోరారు. అవసరమైతే కొత్త గోడౌన్లు గుర్తించాలని లేదా కొత్తవి ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లింగ్ కెపాసిటి ఉన్నా ఎందుకు మిల్లింగ్ చేయడం లేదని మండలాల వారిగా రైస్ మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. మిల్లింగ్ వేగవంతం చేయడానికి హమాలీ వర్కర్ల కొరత లేకుండా చూడాలని అధనపు కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వము నిర్ధేశించిన గడువులోగా మిల్లర్లు అందరూ సిఎంఆర్ డెలివరీ చేయాలన్నారు. సిఎంఆర్ డెలివరీ చేయడని మిల్లులపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో అధనపు కలెక్టర్ (రెవిన్యూ) భాస్కర్‌రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వర్‌రావు, ఎఫ్‌సిఐ డిఎం వరుణ్‌సూద్, మిల్లర్ల సంఘం నల్లగొండ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి, మిర్యాలగూడ అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపైన ఆటో డ్రైవర్లకు అవగాహన

**జిల్లా ఎస్పి కె.అపూర్వరావు**

**ప్రతి వాహనదారుడు లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలి**

**మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు**

**పరిమితికి మించి బడి పిల్లలను ఆటోలో తీసుకెళ్ళకూడదు**



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** జిల్లా పోలీస్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నందు రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నియమాల పైన ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్‌పి హాజరై మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపడంతో పాటు రోడ్డు భద్రత నియమాల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. జూన్ మాసం నుండి పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైనవి కాబట్టి బడి పిల్లలను తీసుకెళ్ళే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, బడి పిల్లలని సురక్షితంగా బాధ్యతగా పాఠశాలలకు తీసుకెళ్ళాలని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, పరిమితికి మించి ఆటోలో పిల్లలను తీసుకెళ్లి ప్రమాదాలకు గురి కాకూడదని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పని సరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అధిక సంఖ్యలో ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. డ్రైవర్లకు ఎద్దైన సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురాగలరని అన్నారు. ప్రజలు పోలీసులతో సహకరించి నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇంచార్జి ఆర్ఐ సంతోష్ వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు , ప్రమాదాలకు గురి కాకుండా పాటించాల్సి న నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన ఉండాలని అప్పుడే ప్రమాదాలకు గురి కాకుండా ఉండవచ్చున్నారు. రోడ్డు సంకేతాలు, లేన్‌క్రమశిక్షణ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్‌డ్రైవింగ్ మద్యం తాగి వాహనాలు నడుపుట వల్ల ప్రమాదాలు పైన అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ ఎస్పి కె.ఆర్.కె. ప్రసాద్‌రావు, టూ టౌన్ సిఐ పి.యన్.డి. ప్రసాద్, ఆర్ఐ స్పర్జన్‌రాజ్, సంతోష్, యస్.ఐ సైదులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపిపిపై అవిశ్వాసం ఫలించేనా?

**మర్రిగూడ, జూలై 6 ప్రభాతవార్త**

మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై 8 మంది ఎంపిటిసిలు పెట్టిన అవిశ్వాసం ఫలించేనా అన్న ఉత్కంఠ మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నాలుగు సంవత్సరాల తరువాత అవిశ్వాస తీర్మానం విధించవచ్చని నిబంధనలను ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించినట్లు తెలిసింది. ఒక్క ఎంపిపిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రభుత్వం, అధికారులు అమలు చేసినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది బిఆర్ఎస్ ఎంపిపిలపై వేటు పడనున్నట్లు ప్రభుత్వం ఆలోచనల్లో పడింది. ఇందులో భాగంగా గురువారం మర్రిగూడ ఎంపిపితో సహా మరో 5-6 ఎంపిపిలు తమ భాదను వ్యక్తం చేయడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నివాసంలో కలుసుకుని వేడుకున్నారు. దీంతో సమగ్రంగా ఆలోచించిన మంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిపిలకు ఇబ్బందికరంగా మారనుందని తక్షణమే అవిశా ్వస తీర్మానం పద్ధతిని రద్దు చేసే విధంగా మంత్రి చర్యలు చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఎవరైతే ఎంపిటిసిలు అవిశ్వాసం ప్రకటించకుండా ఉండేందుకు పూర్తి స్థాయిలో ఐదు సంవత్సరాలు పదవిని కోల్పోకుండా జీవోను తక్షణం అమలు చేస్తామని ఎంపిపిలకు భుజం తట్టి హామీ ఇవ్వడం జరిగినట్లు సమాచారం. అయితే గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండున్నర సంవత్సరాల తరువాత అవిశ్వాస తీర్మానం విధించేలా జీవో ఉండేది. తరువాత కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యమంత్రి



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రెండున్నర సంవత్సరాల కాల పరిమితిని రద్దు చేస్తూ చివరి సంవత్సరంలో అవిశ్వాస తీర్మానం విధించేలా జీవో అమలు చేశారు. అది కాస్త బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా చివరి సంవత్సరంలో కూడా అవిశ్వాసం లేకుండా అవిశ్వాస తీర్మానం జీవోను పూర్తి స్థాయిలో రద్దు చేసేందుకు చర్యలు చేపట్టడం కొసమెరుపు.

# మన ఊరు - మన బడి పనులు వేగవంతం చేయాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** మన ఊరు - మన బడి కింద చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంఈవోలు, ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో మన ఊరు - మన బడి పథకం కింద 329 పాఠశాలల్లో 325 పాఠశాలలకు అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు రాగా వీటిలో చింతలపాలెం మండలంలో 1, చివ్వెంల మండలంలో 1, నాగారం మండలంలో 2, పెన్‌పహాడ్ మండలంలో 1, సూర్యాపేట మండలంలో 6, తిరుమలగిరి మండలంలో 1 మొత్తం 12 పాఠశాలలు వివిధ కారణాలతో పనులు ప్రారంభం కాలేదని, 22 పాఠశాలలను ప్రారంభోత్సవం చేసుకున్నామన్నారు. మరో 20 పాఠశాలలు ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్నాయని తెలిపారు. జూలై చివరి నాటి వరకు పూర్తి కానున్న పాఠశాలల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు మాట్లాడుతూ జూలై చివరి నాటికి 53 పాఠశాలల్లో పనులు పూర్తి చేస్తామని తెలపగా అదనపు కలెక్టర్ సెప్టెంబర్ నెల చివరి వరకు జిల్లాలోని అన్ని మన ఊరు - మన బడి క్రింద చేపట్టిన అన్ని పాఠశాలల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో అశోక్, పిఆర్ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోర్టిఫైడ్ రైస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** పోర్టిఫైడ్ రైస్ బలవర్ధకమని వినియోగదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు రేషన్ డీలర్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని రేషన్ డీలర్స్‌తో పోర్టిఫైడ్ రైస్‌తో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి వివరించారు. దేశంలో ఆహార భద్రత సుస్థిరమవుతున్న దశలో ఒకపై ప్రజల్లో పౌష్టికాహార లోపం ఉండకూడదన్న లక్ష్యంతో, పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే పోర్టిఫైడ్ అంటారని తెలిపారు. కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ వ్యవహారాల శాఖ ఇటీవల పోర్టిఫైడ్ రైస్ కెన్నెల్స్‌పై యూనిఫామ్ మార్గదర్శకాలు జారీ చేసిందని పేర్కొన్నారు. గ్రేడ్ ఎ, కామన్ గ్రేడ్ బియ్యంలో ఒక శాతం మేర ఈ ఎస్ఆర్‌కె కలపాలని నిర్దేశించిందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ అలాగే ఇతర సంక్షేమ పథకాల ద్వారా కేంద్రం పంపిణీ చేసే బియ్యంలో వీటిని కలపాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. బియ్యం బసా ్తలు గదిలో గోడలకు తాకకుండా నిల్వ చేయాలని, అదే విధంగా కార్డుదారులకు ఈ ఫైస్‌పై పెద్ద ఎత్తున వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఎస్‌వో కిషోర్‌కుమార్, డిఎం రాంపతి, ఎఎస్ఓ పుల్లయ్య, డిటి రాజశేఖర్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ ్యక్షుడు నాగరాజు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.